తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## భక్తుల సౌకర్యాలపై అదనపు ఈఓ చౌదరి తనిఖీలు



తిరుమల,ఏప్రిల్ 7(ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో కేంద్రీకృత టిటిడి పరిపాలనా భవనాన్ని నిర్మిం చేందుకు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ భగీచా బస్టాండ్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని తొలుత పరిశీలించారు. అక్కడ నుండి ఆకాశగంగ వద్దకు చేరుకుని, దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో తిరుమల ఎస్టేట్ అధికారి వేంకటేశ్వర్లు, విఎస్ఓ సురేంద్ర, ఈఈలు శ్రీనివాసరావు, వేణు గోపాల్, డిఈ చంద్ర శేఖర్, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల గోడు పట్టని కూటమి ఎమ్మెల్యేలు



ప్రభాతవార్త-తిరుపతి:
ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సొంత ప్రాంతమైన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూటమి ఎమ్మెల్యేలు వ్యవహార శైలి విమర్శలకు దారి తీస్తోంది. సొంత వ్యాపారాలలో తీరిక లేక కొందరు, అసంతృప్తితో ఇంకొందరు, అక్రమ వ్యాపారాల వల్ల మరికొందరు ప్రజల గోడు పట్టించుకోవడం లేదనేది జనంనోట వినిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజక వర్గాలలో టిడిపి నుంచి 11 మంది, జనసేన నుంచి ఒకరు ఎన్నికయ్యారు. వైసిపి నుంచి ఇద్దరు ఎన్నికయ్యారు. రాష్ట్రంలో కూటమికి తిరుగులేని మెజారిటీ రావడంతో ప్రజలు చాలా అంచనాలు, ఆశలు పెంచుకున్నారు. అయితే ఎమ్మెల్యేల తీరుపై తొలినుండి సిఎం చంద్రబాబు హెచ్చరికలు చేస్తున్నా ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో లేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముగ్గురు ఎమ్మెల్యేలు బెంగళూరులో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలు హైదరాబాదులో వ్యాపారాలు చేసుకుంటున్నారని జనం వాదనలు. ఒకాయన తిరుపతి, చిత్తూరు, బెంగళూరు మధ్య తిరుగుతూ ఉంటారని, ఇద్దరు ఎమ్మెల్యేలు గ్రావెల్, ఇసుక, గ్రానైట్ అక్రమ రవాణా చేయిస్తున్నారన్న ఆరోపణలు అధిష్టానం వరకు వెళ్ళాయి. ఒకాయన భూవ్యవహారాల్లో తీరిక లేకుండా కాలం వెల్లబుస్తున్నారని బహిరంగ వ్యాఖ్యలు లేకపోలేదు.ఇదే సమయంలోనూ టిడిపి పార్టీ కమిటీల ఏర్పాటులో ఆలస్యం జరగడం వల్ల సీనియర్ నేతలు నిరుత్సాహంతో అంటీ ముట్టనట్టు ఉంటున్నారు. కార్యకర్తల సమస్యలు పట్టించుకునే వారు కనిపించడం లేదని గోడు వినిపిస్తోంది.ఉమ్మడి జిల్లాలలో ఎమ్మెల్యేల తీరుపై ప్రజల్లో తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. అయినా ఎమ్మెల్యేలు సరిగా పనిచేయడం లేదనే అసహనం పార్టీ అధిష్టానం వద్ద సమాచారం. దీంతో పార్టీ కార్యకర్తల్లో అసంతృప్తి వెల్లువెత్తుతోంది.

# అకాల వర్షం -అన్నదాతకు కష్టం



నీటమునిగిన వరి పంటను దేవుకుంటున్న రైతన్న

శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
అకాల వర్షం అన్నదాతలకు కష్టం మిగుల్చుతుంది.అసలే కష్టాల సేద్యం సాగుతున్న తరుణంలో గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంలా ప్రకృతి తమ ప్రతాపాన్ని రైతన్నల పై చూపుతుంది. ఓ వైపు ఎండలు దడపుట్టిస్తున్న తరుణంలో రెండు రోజులుగా శ్రీకాళహస్తి పరిసరాల్లో అకాల వర్షం ఓ వైపు అన్నదాతల కష్టంపై పగబూనగా కాయ కష్టం చేసుకునే జీవులను విగత జీవులుగా మిగుల్చుతుంది. రెండు రోజులుగా గాలి వాన, ఉరుములు మెరుపులతో పిడుగు పాటుతో నష్టాలు చవి చూస్తున్నారు.ఆదివారం రాత్రి, సోమవారం వేకువ జామున కురిసిన అకాల వర్షాలతో ఏర్పేడు మండలంలో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాల్లో వరి పంట కోత దిశలో ఉంది. కొందరు కొత కోసి రోడ్ల మీద ఆరబెట్టుకున్నారు. ఊహించని రీతిలో హఠాత్తుగా వర్షం కురవటంతో ఊహించనివర్షం రైతన్నకు కష్టం మిగిల్చింది. పంట చేతికొచ్చి కోత కోసి ఊపిరి పీల్చుకున్న అన్నదాతలకు అకాల వర్షం వేదనను మిగిల్చింది. మంగళవారం ఉదయం ఏర్పేడు మండలంలోని కోబాక పరిసరాల్లోని రైతులు రోడ్డుపై కుప్ప పోసిన ధాన్యం తడిసి ముద్దవటంతో రోదిస్తూ ఆరబెట్టడం పలువురిని కలచి వేసింది. రైతన్న కష్టం నీటి పాలు కాగా కన్నీరు మున్నీరుగా రైతులు రోదించటం బాధ కల్గించింది.

### అన్నదాతలను ఆదుకోవాలి: సిపిఐ డిమాండ్

శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయ క్షేత్రంగా విరాలజిల్లుతుంది.డెల్టా ప్రాంతాల్లో కూడా లేని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వరి పంటను అన్నదాతలు పండిస్తున్నారని వారికి ని ల్వ చేసుకునే సదుపాయం లేక ప్రతి ఏడాది ఏదో ఒక విపత్తుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ నియోజకవర్గ ఇన్‌చార్జి జనమాల గురవయ్య ఆవేదన వ్యక్తం చేసారు. ఏర్పేడు మండలంలోని కోబాక గ్రామంలో మంగళవారం ఉదయం పర్యటించిన ఆయన అన్నదాతలను ఓదార్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నీట తడవటంతో రంగు మారుతుందని ఈ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. వ్యవసాయాధికారులు అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపి పరిహారాన్ని ఇప్పించాలని కోరారు.పరిశీలనలో గురవయ్యతో పాటు సిపిఐ మండల నాయకులు రమేష్, మల్లికార్జున్, మురళి తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి స్మార్ట్ సిటీ పెండింగ్ ప్రాజెక్టుల

## పనులను త్వరగా పూర్తి చేయండి

### స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



తిరుపతి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
తిరుపతి నగరంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయంలో జరిగిన తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 43 వ బోర్డు సమావేశం స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్, తుడా వి. సి. ఆర్.గోవిందరావు, తిరుమల రమశ్రీ తదితర అధికారులు ఆన్లైన్ ద్వారా పాల్గొనగా నగరపాలక సంస్థ కార్యాలయం నుండి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండర్ కంట్రోల్ సెంటర్ లో బాగంగా నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను త్వరగా పూర్తి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఎగ్జామినేర్ రామచంద్ర రెడ్డి, డిప్యూటీ కమీషనర్. అమరయ్య, బోర్డు డైరెక్టర్ డాక్టర్ రామచంద్రా రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, మల్లికార్జున నరేష్ కుమార్, సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిపై చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్



తిరుపతి కలెక్టరేట్ ,ఏప్రిల్ 7 ప్రభాతవార్త :
ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన 22 ఏ, రిసర్వే, రెవెన్యూ, పీపీబి డిస్ట్రిబ్యూషన్ తదితర అంశాలపై సమీక్షా సమావేశం సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి మ్ర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుమంగళవారం ఉదయం ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి 22 ఏ, రిసర్వే, రెవెన్యూ, పీపీబి డిస్ట్రిబ్యూషన్ తదితర అంశాలపై చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి మ్ర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్డీఓలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ , ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కూమర్, సంబంధిత సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా

## ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రిలో భారి ర్యాలీ




తిరుపతి హెల్త్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
ఎస్వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి, చిన్న పిల్లల విభాగంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ప్రపంచ శిశు శస్త్ర చికిత్స దినోత్సవం బారి ర్యాలీని, ఎస్వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ బి. మనోహర్, ర్యాలీని నిర్వహించారు. ఎస్వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డబ్బు పోతే మల్లా సంపాదించుకోవచ్చు కానీ ఆరోగ్యం దెబ్బతింటే కోలుకోవడం కష్టం నేటి నుంచి ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టండి రేపటి సంతోషానికి పునాది వేయండి అని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ బి మనోహర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజే ప్రపంచ శిశు శస్త్ర చికిత్స దినం, పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి, వారికి శస్త్రచికిత్స పరంగా సేవలను అందించడాని వైద్యులుగా మనము ప్రజలకు విలువైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రతి బిడ్డ ఆరోగ్య పరిరక్షణ దేశ భవిష్యత్తుకు ఎంతా ప్రధానం, దాని కోసం శిశ శస్త్రచికిత్స రంగాన్ని అభివృద్ధి చేయడం, దానికి సంబంధించిన వైద్య సదుపాయాలు పెంచడం, తద్వార పిల్లల ఆ రాగ్యాన్ని పరిరక్షించడం దీని ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన్ కుమార్, డాక్టర్ జగదీష్, చిన్నపిల్లల విభాగ వైద్యులు, పిజి,యుజి,వైద్య విద్యార్థులు, నర్సింగ్ మరియు పారామెడికల్ సిబ్బంది, ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్‌లు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక నిర్ణయం

### - అమరావతి గెజిట్ నోటిఫికేషన్‌పై ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త
పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవంగా ఆమోదం పొందిన అనంతరం భారత రాష్ట్రపతి రాజముద్ర వేయడం చారిత్రాత్మక నిర్ణయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. మంగళవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ భారత ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షణీయమన్నారు. ఏప్రిల్ 6వ తేదీన విడుదలైన ఈ నోటిఫికేషన్ ప్రకారం 2014 చట్టంలోని సెక్షన్ 5ను సవరిస్తూ అమరావతి ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా ఉంటుందని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సవరణ 2024 జూన్ 2 నుంచి అమల్లోకి వచ్చినట్లుగా పరిగణించబడుతుందని గెజిట్‌లో తెలిపారన్నారు. అమరావతి హోదాపై ఉన్న న్యాయపరమైన సందిగ్ధతకు ఈ నోటిఫికేషన్ తెరదించిందని తెలిపారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ఇది నిదర్శనమని విజయశ్రీ చెప్పారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సాధికార సంస్థ పరిధిలోని ప్రాంతాలన్నీ రాజధానిలో భాగంగా ఉండటం శుభపరిణామమని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కీలక సవరణ చేసిన కేంద్రప్రభుత్వానికి ఈ కీలక ఘట్టాన్ని సానుకూలం చేయడంలో విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ బిల్లును ఆమోదించడానికి కృషి చేసిన కూటమి ఎంపీలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### సిఎం చొరవతో దుబాయ్‌నుంచి

## కుప్పంకు చేరిన మృతదేహం

### - రెండున్నర నెలలక్రితం మృతి చెందిన గుండ్లమడుగువాసి సురేష్ !!

### అర్ధరాత్రి ఆంబులెన్స్‌లో స్వగ్రామంకు సురేష్ మృతదేహం !!



కుప్పం, ఏ ప్రిల్ 7 ప్రభాతవార్త
జీవనోపాధి కోసం దుబాయ్ దేశం వెళ్లిన కుప్పం వాసి సుమారు రెండున్నర నెలలక్రితం అక్కడ విద్యుత్‌ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబునాయుడు చొరవతో మంగళవారం అర్ధరాత్రి దుబాయ్‌నుంచి కుప్పానికి ఆ వ్యక్తి మృతదేహం చేరుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గుండ్లమడుగు గ్రామంకు చెందిన తోలప్ప కుమారుడు సురేష్ పదిహేను ఏళ్లుగా దుబాయ్, సౌదీ తదితర ప్రాంతాల్లో పనిచేసేవాడు. రెండున్నర నెలలక్రితం సురేష్ అక్కడ జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, మాజీ సర్పంచ్‌లు రాజే ంద్రన్, సంజీవరాజులు, స్థానిక నేతలు తీసుకెళ్లారు. సిఎం చంద్రబాబునాయుడు ఈ విషయంగా ప్రత్యేక చొరవ చూపారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ద్వారా దుబాయ్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపించారు. ఇండియాకు సురేష్ మృతదేహం వచ్చేలా చర్యలు చేపట్టారు. సిఎం చొరవతో మంగళవారం రా త్రి సురేష్ మృతదేహం దుబాయ్‌నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు రాగా అక్కడ నుంచి మాజీ సర్పంచ్ రాజేంద్రన్, స్థానిక నేతలు స్వగ్రామంకు మంగళవారం అర్ధరాత్రికి ఆంబులెన్స్ ద్వారా తీసుకువచ్చారు.

## గుంతలో పడి పసికందు మృతి



ఏర్పేడు,ఏప్రిల్ 7 ప్రభాతవార్త
ఏర్పేడు మండలం చిందేపల్లి గిరిజన కాలనీ సమీపంలోని ఓ చెరువు గుంతలో పడి చిన్నారి మృత్యువాత డ్డారు. స్నేహితులతో అడుకకుంటూ చెరువులో మట్టి తొలగింపుకు జేసిబిలతో గుంతలు తవ్వారు. చెరువు లోపల గుంతలు ఏర్పడటం లోతు తెలియక చిన్నారి కాలుజారి పడినట్లు సమాచారం. ఉదయం పాఠశాలకు వెళ్ళిన చిన్నారి ఎం.సుస్మిత (6) స్నేహితులతో ఆటుకకుంటూ వెళ్ళినట్లు సమాచారం.స్తానికుల కథనం మేరకు నెల్లూరుజిల్లా ఆమలూరుకు చెందిన శంకరయ్య విజయల దంపతులు జీవనోపాది నిమిత్తం చిందేపల్లికి సంబంధించి ఓ వెంచర్లలో వాచ్‌మెన్‌గా చేరి ఎస్‌టి కాలనీలో నివాసముంటున్నారు.ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటకు వెళ్ళగా చిన్నారులు స్నేహితులతో ఆడుకకుంటూ మధ్యాహ్నం 2గంటల సమయంలో సమీపంలోని చెరువు వద్ద వెళ్ళి గుంతలో పడింది, సమీపంలోని ప్రజలు హుటాహుటిన వెళ్లి బయటకు తీయగా అప్పటికే ఆ చిన్నారి మృతి చెందింది.

# పుస్తకాల కోసం విద్యార్థుల ఎదురుచూపులు

### వారం గడిచినా కిట్ లేదు.. ఇంటర్ విద్యార్థుల నిరీక్షణకు ముగింపు ఎప్పుడు?

తిరుపతి విద్య ఏప్రిల్ 7 ప్రభాతవార్త
ఆర్భాటంగా తరగతుల ప్రారంభం.. పుస్తకాలు మాత్రం గాలిలోనే !సీబీఎస్ఈ విధానం పేరుతో ఇంటర్ సెకండ్ ఇయర్ తరగతులను ఘనంగా ప్రారంభించినప్పటికీ, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు అందించడంలో అధికారులు విఫలమయ్యారు. వారం రోజులు గడిచినా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పుస్తకాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు చేతిలో ఒక్క నోట్బుక్‌తోనే వచ్చి, పాఠ్యాంశాలు లేకపోవడంతో ఖాళీగానే తిరిగి వెళ్తున్నారు. కొత్త సిలబస్ అమలు చేస్తామని ప్రకటించిన అధికారులు, అవసరమైన వసతులు కల్పించడంలో నిరక్ష్య ప్రదర్శిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం కొత్త విధానంపై పెద్ద ఎత్తున ప్రచారం చేసినప్పటికీ, ప్రాథమిక ఏర్పాట్లు లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పుస్తకాలు లేవు.. విద్యార్థుల భవిష్యత్తు ఏ దిశలో?

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు అందకపోవడం తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సుమారు 72 కళాశాలల్లో తరగతులు ప్రారంభమైనప్పటికీ, విద్యార్థులు సరైన పాఠ్యాంశాల్లేక గాలి చదువులతో కాలక్షేపం చేస్తున్నారు.ప్రారంభ రోజునే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు అమలు కానందున విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సైన్స్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలు అందించలేని పరిస్థితిలో నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడంపై ప్రభుత్వం పై

### వచ్చే వారం పుస్తకాలు అందిస్తాం: ఆర్ఐఓ



ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల సరఫరా ఆలస్యంపై స్పందించిన ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి (ఆర్ఐఓ), పుస్తకాలు వచ్చే వారం లోగా కళాశాలలకు చేరవచ్చని తెలిపారు. ఇప్పటికే కొత్త సిలబస్‌ను అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పంపినట్లు వెల్లడించారు.పుస్తకాలు అందుబాటులోకి వచ్చే వరకు, ప్రిన్సిపాల్స్ సిలబస్ ఆధారంగా విద్యార్థులకు బోధన కొనసాగించాలని సూచించినట్లు చెప్పారు. త్వరలోనే పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

# వేగంగా రైతులకు పంటనష్ట పరిహారం

**– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్**

గుడిపాల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన రైతులకు వీలైనంత వేగంగా పరిహారం అందిస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గత నెలలో గుడిపాల గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే జగన్‌మోహన్, డిఎఫ్ఓ సుబ్బరాజులు 30మంది రైతులకు రూ. 2.76లక్షల పరిహారం చెక్కులను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంట నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఏనుగులను అడవిలోకి తరమడానికి కుంకీ ఏనుగులను రప్పించడం జరిగిందన్నారు. పంట పొలాల్లోకి ఏనుగులు వచ్చిన వెంటనే రైతులు అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని, రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లను విత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్‌ఆఫీసరు పట్టాభి, జిజెఎం చారిటుబలల్ ఫౌండేషన్ డైరెక్టరఉ చెన్నకేశవులనాయుడు, ఎంపిపి వీరపల్లిహరిబాబు, పిఏసిఎస్ చైర్మెన్ ప్రతాప్‌నాయుడు, ఎమ్మార్వో శ్రీనివాసులు, దేశం నాయకులు వెంకటేష్ యాదవ్, హేమాద్రినాయుడు, అనిల్‌కుమార్ చౌదరి, బాలసుబ్రమణ్యంయాదవ్, లలిత, వెంకటేష్ చౌదరి, అటవీశాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి

కుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను మంగళవారం స్థానిక 16 వార్డులో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాలు సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. నేతలు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు మేలు చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడును మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, క్లస్టర్ ఇన్‌చార్జ సోమశేఖర్, కో క్లస్టర్ ఇన్‌చార్జ శ్యామ్‌సుందర్, యూనిట్ ఇన్‌చార్జ ఆర్‌ఆర్ రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు మంజునాథ్, శ్రీధర్, మంజునాథ్, ప్రకాష్, విష్ణు, సుబ్బన్న, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వైస్‌ఛైర్మన్‌చే బాధిత కుటుంబానికి పరామర్శ

కుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండలంలోని కొటాలూరు పంచాయతీ గుండ్లమడుగుకు చెందిన సురేష్ కుటుంబాన్ని మంగళవారం ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సురేష్ కుటుంబానికి సిఎం చంద్రబాబునాయుడు తరపున అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చి సురేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కనీసవేతనాల బోర్డు సభ్యుడు శరవణ, కార్పోరేషన్‌డైరెక్టర్ చెక్కునత్తం మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలి

**– రూరల్ సిఐ మల్లేష్ యాదవ్**

గుడుపల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలని రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం గుడుపల్లె కస్తూరిబా గురుకులంలో విద్యార్థినులకు ధైర్య స్పర్శ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలన్నారు. అలాగే చదువుకునే సమయం నుంచే విలువలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజంలో గొప్పస్థాయికి చేరిన మహిళలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బాలికల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఏదేని సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య సంరక్షణకే సంజీవని ప్రాజెక్ట్

**– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం**

కుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పేదల ఆరోగ్య సంరక్షణ కోసమే సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో టాటా సంస్థ సహకారంతో సంజీవని ప్రాజెక్ట్ (డిఐఎన్‌సి)ను అమలు చేస్తున్నారని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అడవిబూదుగూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆరోగ్య వివరాలను ఈ ప్రాజెక్టులో భాగంగా డిజిటలైజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఒక ఐడిని కేటాయించి వారి ఆరోగ్య వివరాలు భద్రపరచడం జరుగుతుందన్నారు. అత్యవసర వేళల్లో కేవలం ఐడి ద్వారా రోగికి అవసరమైన చికిత్సలను నిష్ణాతులైన వైద్యుల సహకారంతో అందించడం జరుగుతుందన్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో పాటు అన్ని పిహెచ్‌సిల్లోను ఈ ప్రాజెక్టు అమలులో ఉందన్నారు. ప్రజలు కూడా ఈ ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే ఈ ప్రాజెక్టును సిఎం చంద్రబాబు చిత్తూరు జిల్లాలో ఆపై రాష్ట్రమంతా అమలు చేస్తారన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కార్పోరేషన్ డైరెక్టర్లు చెక్కునత్తం మణి, శరవణ, నేతలు విభూషణ్, కృష్ణమూర్తి, చిట్టిబాబు, శివకుమార్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి సురక్షితమైన త్రాగునీరు



చిత్తూరు హెల్త్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త;

సమగ్ర శిక్షా చిత్తూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో ఆర్వో వాటర్ ప్లాంట్ల వినియోగంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 450 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. వీరికి ఆహ్లాదా కంపెనీ మరియు ఇన్నోవేటివ్ ఇండస్ట్రీస్‌కు చెందిన నదిమ్, హైడ్రో మెటీరియల్‌కు చెందిన శ్రీ రామ్, ఇన్నోవేటివ్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బాబు శిక్షణ ఇచ్చారు. పాఠశాలల్లోని ఆర్వో వాటర్ ప్లాంట్లను ఎలా ఉపయోగించాలో అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీమద్దిపట్ల వెంకటరమణ పాల్గొన్నారు. ప్రతి విద్యార్థికి సురక్షితమైన త్రాగునీరు అందించడానికి పాఠశాలల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లను అమర్చడం జరిగిందని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సురక్షితమైన తాగునీరు పాఠశాలలోని పిల్లలందరికీ అందేలా చూడవలసిన బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు. రేపు అనగా 8.4 2026 బుధవారం ఉదయం 9 గంటలకు కుప్పం కడా ఆఫీస్‌లో, మధ్యాహ్నం రెండు గంటలకు పలమనేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు.

## సచివాలయాల్లో నాణ్యమైన సేవలు అందించాలి

కుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



వార్డు సచివాలయాలకు వచ్చే ప్రజలకు సచివాలయ ఉద్యోగులు నాణ్యమైన సేవలు అందించాలని క్లస్టర్ ఇన్‌చార్జ కన్నన్, కొత్తపేట ఇన్‌చార్జ అప్పు సూచించారు. మంగళవారం స్థానిక కొత్తపేట సచివాలయంకు వెళ్లి అక్కడ ప్రజలకు లభిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించడంతో పాటు ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వాటి పరిష్కారంకు చొరవ చూపాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ధి కలిగేలా చూడాలన్నారు. సచివాలయ సేవలపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కృష్ణన్, మదన్, ఆర్ముగం పాల్గొన్నారు.

## 9న మండల సర్వసభ్య సమావేశం



చిట్వేలి, ఏప్రిల్ 7,ప్రభాతవార్త;

మండల ఎంపీపీ టంగుటూరి చంద్ర అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో సభా భవనం నందు ఏప్రిల్ 9 గురువారం ఉదయం 10:30 కు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలియ పరిచారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పిటిసి, పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో గల సమగ్ర సమాచారంతో ఈ సమావేశానికి తప్పక హాజరు

## మాలల ఆత్మీయ కలయిక సభను జయప్రదం చేయండి...

చిత్తూరు హెల్త్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త;

మాలల ఆత్మీయ కలయిక సభ ఈనెల 12వ తేదీ చిత్తూరు నగరంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో జరుగుతుందని ఏపిసిసి మాజీ కార్యదర్శి ఏపీ పరదేశి తెలిపారు. ఈ సభలో మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సభలో రాజకీయాలు కతీతంగా నాయకులు హాజరై మాలల అభివృద్ధి, మాలలకు రక్షణ, మాలలకు ఆత్మగౌరవంపై మాట్లాడడం జరుగుతుందని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సమావేశం జరుగుతుందని తప్పనిసరిగా జిల్లాలోని మాలలు పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా ఏపీ పరదేశి కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రతి ఒక్కరు దృష్టిసారించాలి

**– భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్**

చిత్తూరురూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

ఈనెల చివరిలో ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లిమధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా భాజపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యస్ జగదీశ్వరనాయుడు అధ్యక్షతన జరిగిన ఎస్ఐఆర్ జిల్లా కార్యశాలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులను సరిదిద్దడానికి ఎన్నికల కమీషన్ ఈ ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. ఈ సవరణ ద్వారా ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టి , అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిదారాజు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గారామక్రిష్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరు డాక్టరు బాబు, జిల్లా ఉపాధ్యక్షులుచంద్రమోహన్, రవికుమార్, మణివర్మ, యువమోర్చా జిల్లా అధ్యక్షులు భానుప్రకాష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి చిట్టిబాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కవితారాజు, మండల అధ్యక్షులు షణ్ముగం, సురేష్, లితిష్‌కుమార్, శివకుమార్‌లతో పాటు ఇతర సభ్యులు ఎస్ఐఆర్ అసెంబ్లీకన్వీనర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించండి సారూ!!

వి.కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలోని జవునిపల్లి గ్రామపంచాయతీ గ్రామాలను కలుపుతూ గతంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. కొంతకాలంగా ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును నిలిపివేశారు. సామాన్య ప్రజలు మండల కేంద్రానికి రావడానికి రైతులు, విద్యార్థులు పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటోలపై ఆధారపడవలసిన దుస్థితి ఏర్పడింది. సకాలంలో ఆటోలు కూడా అందుబాటులోకి రాకుండా పోతున్నాయి. ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గతంలో వి.కోట నుండి నక్కనపల్లి, జవునిపల్లి మీదుగా ఎగుపల్లికి బస్సు సౌకర్యం ఉండేది. ఈ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## వి.కోట హోటళ్లలో ధరల పెంపు .. జనం అవస్థలు

వి.కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

వి.కోట మండల కేంద్రంలో హోటల్ నిర్వాహకులు పశ్చిమ ఆసియాలో యుద్ధం సాకుగా చూపి ఆహార పదార్థాల ధరలను అమాంతంగా పెంచేశారు. 20 గ్రాముల ఇడ్లీ 10 రూపాయలు, 10 గ్రాముల వడ పది రూపాయలు, కుష్క 80 రూపాయలు, సాధారణ ఒక ప్లేట్ మిల్స్ 100 రూపాయలు, టి 15 రూపాయలు, కాఫీ 20 రూపాయలు ఇలా ధరలు పెంచారు. వినియోగదారులను దోచుకుంటున్నారు. గ్యాస్ కొరతతో రేట్లు పెంచిన హోటల్ యజమానులు ప్రస్తుతం కట్టెల పొయ్యి ఉపయోగించి నా ధరల్లో మాత్రం తేడా లేదు .పెరిగిన ధరలతోనే అమ్మకాలు సాగిస్తున్నారు. దీనికి తోడు హోటల్లో అపరిశుభ్రత, ప్లాస్టిక్ కవర్ల వినియోగం, ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగం, నాసిరకం కల్తీ నూనెల, నాసిరకం కూరగాయలు ఉపయోగిస్తూ ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. హోటల్లోని వంట గదులలో నిలువ ఉంచిన కూరగాయలు, మాంసాహారంతో దుర్వాసన వెదజల్లుతోంది. వినియోగదారులకు అత్యవసర పరిస్థితుల్లో వాష్ ర్నూ కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో హోటల్ యజమానులు ఉన్నారు. పెరిగిన ధరలు, అపరిశుభ్ర వాతావరణం, నాణ్యతలేని ఆహారం గురించి సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు గానీ, విజిలెన్స్ అధికారులు గానీ, స్థానికంగా రెవెన్యూ అధికారులు గాని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వినియోగదారులు దోపిడీకి గురవుతూనే ఉన్నారు. అనారోగ్యం పాలవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వి.కోట మండల కేంద్రంలోని హోటళ్లలో దుస్థితి, దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని వి.కోట మండల ప్రజలు కోరుతున్నారు.

## 9న పూర్వ ఉపరాష్ట్రపతి జిల్లా పర్యటన

చిత్తూరురూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఏప్రిల్ 9న తిరుపతి, చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నట్లు పూర్వ ఉపరాష్ట్రపతి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరులోని శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మకళాశాల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొననున్నారనీ, అలాగే కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించిననంతరం అక్కడ నుంచి కాట్పాడి చేరుకొని రైలు మార్గంలో చెన్నై వెళతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మే 12న నడివీధి గంగజాతర

చిత్తూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

చిత్తూరుపట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించే నడివీధి గంగజాతర మే 12,13 తేదిలలో అనువంశిక మిరాశిదారులు, వంశపారం పర్యధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికెబాబు కుటుంబసభ్యులచే నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మే 5వ తేది చాటింపుతో వేడుకలు ప్రారంభమవుతాయని, ఆరోజు నుంచి భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడం కోసం వివిధ రూపాల వేషదారణతో అమ్మవారిని వేడుకొంటారన్నారు. 12వ తేది ఉదయం అమ్మవారిని ప్రతిష్టించి 13వ తేది సాయంత్రం ఓంశక్తి భక్తుల విన్యాసాలతో నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు.

## నేడు షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ పర్యటన

చిత్తూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

రాష్ట్ర షెడ్యూల్ కులాల కమీషన్ ఛైర్మెన్ కెఎస్ జవహర్ ఈనెల 8వ తేది చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఆర్అండ్‌బి అతిధి గృహంలో వినతులు స్వీకరించనున్నారనీ, ప్రత్యేకించి షెడ్యూల్ కులాల ప్రజలు సంక్షేమం, అత్యాచార నిరోధక చట్టాల అమలు, భూసంబంధిత సమస్యలు, రిజర్వేషన్లు, ఇతర సంబంధిత అంశాలపై తమ ఫిర్యాదులు, వినతులను సమర్పించవచ్చునన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నుండు జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్‌చే అన్నదానం

కుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార ్యదర్శి, మాజీ సర్పంచ్ గోపీనాథ్ మంగళవారం కుప్పం అన్న క్యాంటీన్‌లో పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా తనవంతుగా అన్న క్యాంటీన్‌లో అన ్నదానం జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సేవే పరమాత్ముని సేవ అని పేదలకు తన జన్మదినం సందర్భంగా పట్టెడన్నం పెట్టడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అనంతరం స్థానిక నేతలు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, యువనేత హర్షధర్మతేజ, చిరువ్యాపారుల సంఘ అధ్యక్షుడు మంజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతలచే సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కనమపచ్చార్ల పల్లి గ్రామంకు చెందిన గోవిం దన్ కన్నెగి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 4.34 లక్షల చెక్కును మంగళవారం స్థానిక నాయకులు అందజే శారు. ఈసందర్భంగా బాధిత కుటుంబం సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కుప్పం ప్రజల ఆరోగ్యంపై సిఎం చ ంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, కెఎస్ఎస్ సభ్యుడు రమేష్, రెస్కో డైరెక్టర్ మురళి, నేతలు శివకుమార్, మునిరత్నం, కనకరాజు, బీరప్ప, వినోద్, దేవేంద్ర, వెంకటాచలం, తిమ్మప ్ప, రమేష్, రామప్ప, రామస్వామి, గణపతి, రాజా, శరవణ పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం




పూతలపట్టు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

పూతలపట్టు మండల పరిధిలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కుమారి అధ్యక్షత మండల సర్వసభ సమావేశం ఎంపీడీవో నాగరాజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. అయితే సమావేశం మాత్రం తూతూ మంత్రంగా చేపట్టారు ప్రతి మూడు నెలలకు ఒకసారి పర్యాయం జరిగే సమావేశంలో ప్రజా సమస్యలను సభ్యులు అధికారులు దృష్టికి తీసుకుని వచ్చి వాటి పరిష్కారాలను కోరేవారు అయితే మంగళవారం జరిగిన మండల సర్వసభ సమావేశంలో అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సభ్యులకు వివరించారు తప్ప సభ్యులు ఎవ్వరు ప్రజా సమస్యలను సమావేశం దృష్టికి తీసుకోరాలేదు. కేవలం అధికారుల సమగ్ర నివేదికలు వివరించడానికి ఈ సమావేశం నిర్వహిస్తారు. కానీ కొంతమంది సభ్యులు మాత్రమే చిన్నపాటి సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. బైటపల్లి ఎంపీటీసీ సిద్దారెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కువగా ఉందని యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతున్నారని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. అవసరం కు తగ యూరియాను ప్రభుత్వం పంపిణీ చేయడంలో విఫలం అయిందని సభ్యులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు, జడ్పిటిసి దేవిక, వ్యవసాయ అధికారి ఈవో పిఆర్‌డి శ్రీనివాసులు, మధురవాణి, ఏపిఎం సింగన్న, డాక్టర్ ప్రియాంక, ఏపీవో సంధ్యారాణి, ఎంపీటీసీలు, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంచే సారె బహూకరణ,మూడు రోజుల జాతరకు శ్రీకారం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంలో శక్తి నిలయాలుగా బాసిల్లుతున్న ఆలయాల్లో ఒకటైన ముత్యాలమ్మ ఆలయంలో సాంప్రదాయ పద్దతుల్లో జాతర ఉత్సవం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం గెరిక ఉత్సవంతో అమ్మవారి జాతరకు శ్రీకారం చుట్టారు. మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్దతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించనున్నారు. స్థానికంగా గ్రామ దేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**గెరిక ఉత్సవంః**

ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఆలయమంతా అరటి,మామిడి తోరణాలతో పచ్చగా కళకళలాడే విధంగా అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణలతో కన్నులపండువగా ముస్తాబు చేశారు.పూల ముస్తాబులతో ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దారు. మంగళవారం ఉదయం మూలవిరాట్టు శక్తిస్వరూపిణి ముత్యాలమ్మకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరాలయం నుండి సారెను తీసుకొచ్చి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, కోలా విశాల,మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు బి.రేణుకాదేవిల సారథ్యంలో సమర్పించారు. అనంతరం ఆలయం నుండి గెరిక తీసుకొని ఉత్సవంగా పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్బంగా పట్టణంలోని ఆయా మూలస్థానాల్లో విశేష పూజలను నిర్వహించారు.

**మైలు ముగ్గులో అమ్మవారి దర్శనంః**

ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని మైలుముగ్గుగా తీర్చిదిద్దారు. ఈ మైలుముగ్గుకు విశేష పూజలను సాంప్రదాయపద్దతుల్లో నిర్వహించారు. అనంతరం కుంభం వేసి బలిప్రసాదాలు సమర్పించి విశేష హారతులిచ్చారు. పెద్దఎత్తున స్థానిక భక్తులు అమ్మవారి విశ్వరూప మైలుముగ్గును దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు.

కాగా అమ్మవారి జాతరను పురస్కరించుకొని స్థానిక మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయ ఆవరణంలో పొంగళ్ళు పెట్టి సాంప్రదాయపద్ధతుల్లో మొక్కులు చెల్లించుకోవడంతో పాటు ఆలయం ఆవరణలో విచ్చేసిన భక్తులకు అంబళ్ళు పోసారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు తరలి వచ్చి అమ్మవారి దివ్యదర్శనాన్ని దర్శించుకొని పూజలు జరిపించుకున్నారు.

కాగా మంగళవారం రాత్రి అమ్మవారు శేషపాన్పు ముగ్గులో భక్తజనానికి దర్శనమిచ్చారు. సాయంత్రం సాంప్రదాయ పద్ధతుల్లో గంగపెట్టె ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా శేషపాన్పు ముగ్గును తీర్చిదిద్దారు. సాంప్రదాయపద్ధతుల్లో కుంభం వేసి విశేష పూజలు నిర్వహించి హారతులిచ్చారు. అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని భక్తజనాలు దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయండి: చైర్మెన్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి దేశ, విదేశాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు వస్తున్నారు.వారికి ఆల యం నుంచి రైల్వే స్టేషన్ మూ డు కిలో మీటర్ల దూరంలో ఉం దని కాబట్టి ఆలయంలోని రెండ వ గోపురం వద్ద దేవస్థానం ఏర్పాటు చేసినసామూహిక కౌంట ర్ల వద్ద రైల్వే రిజర్వేషన్ కౌంటర్లను టిక్కెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేసి రైల్వే ప్రయాణీకులకుసదుపాయం కల్పించాలని దేవస్థానం చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ మంగళవారం స్వామి దర్శనానికి వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వేస్ డ ఇవిజనల్‌మేనేజర్ చంద్రశేఖర్ గుప్తాకు విన్నవించారు.శ్రీకాళహస్తికి వచ్చిన భక్తులకు స్థానికులకు కూడా రైల్వేస్టేషన్ అందుబాటులో లేదని దాంతో స్థానికంగా ఇబ్బంది పడుతున్నట్లు రైల్వే అధికారికి విన్నవించారు.శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన చంద్రశేఖర్ గుప్తాను దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్,ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి,ప్రోటోకాల్ ఎఇఓ మోహన్ ఎపిఆర్ఓ రవిలు ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు.ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు స్వామి అమ్మవార్ల చిత్రపటాలతో పాటు తీర్థ ప్రసాదాలను చైర్మెన్ సాయిప్రసాద్ అందించారు. తరువాత శ్రీకాళహస్తిలో రైల్వే సదుపాయాలకు సంబంధించి రాతమూల కంగా వినతి పత్రాన్ని అందించారు.

## ద్విచక్ర వాహనాల దొంగకు జైలు

రేణిగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త.



మోటార్ సైకిళ్ళు దొంగతనం చేస్తున్న కలిశెట్టి సుబ్రహ్మణ్యం (మణి 45)కు నేరం రుజువు కావడంతో తిరుపతి అదనపు న్యాయ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం న్యాయమూర్తి మూడు నెలల జైలు శిక్ష విధించారు. మోటారు సైకిళ్ల దొంగతనాలతో సంబంధం ఉన్న తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం అనంతరాజు పేట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం(మణి)ను రేణిగుంట అర్బన్ పోలీసులు 2026 సంవత్సరం జనవరి నెల 30వ తేదీ అరెస్ట్ చేసి అతని వద్ద 11 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిది న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష విధించారు. నిందితుడికి శిక్షపడేలా సాక్షాలు సమర్పించిన రేణిగుంట అర్బన్ పోలీసులను ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు..

## కలెక్టర్ గారు మాకు న్యాయం చేయండి

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని, లేకుంటే ఆత్మ హత్య చేసుకుంటామని బాధితులు బి. వెంకటాపతి,బి. ధనలక్ష్మిలు పత్రికా ముఖంగా తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ది తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అధికారులు నిర్వహించిన వేలం పాట ద్వారా మాకు ఇళ్ళు ఇప్పించి, ఇళ్ళలోనికి వెళ్ళనీయకుం డా నాటకాలు ఆడుతూ ఇబ్బంది పెడుతూవున్నారని తెలిపారు. వాస్తవానికి తిరుపతి వారు స్థిరాస్తుల అమ్మకానికి వేలం ప్రకటన ద్వారా డబ్బును చెల్లించి, బ్యాంకు వారికి వేలం పాటతో పాటు రాణి కొనుగోలుచేసిన ఇంటికి 2015 నుండి 2025 వరకు, సుబ్రమణ్యం కొనుగోలు చేసిన ఇంటికి 2019 నుండి 2025 ఇంటి ఇంటి పన్నును కూడా మావద్దే కట్టించారని వారు తెలిపారు. తదుపరి బ్యాంక్ వారు రెండు ఇళ్ళకు తాళాలు ఇచ్చారని తెలిపారు. అయితే బ్యాంకువారు ఇళ్ళను అమ్మినవారితో కుమ్మక్కై దౌర్జన్యం చేస్తూ మాపైకి రావడం జరిగిందన్నారు. దిక్కుతోచని స్థితిలో మేము అక్కడి నుండి బ్యాంకు వద్దకు వెళ్ళగా మీకు ఇంటి అద్దె చెల్లిస్తారని చెబుతూ మాకు అబద్ధం చెప్పి పంపారని తెలిపారు. కానీ, నేటి వరకు తమకు వాళ్లు అద్దె చెల్లించలేదని, ఇళ్ల ఖాళీ చేయలేదన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు న్యా యం చేయాలన్నారు.

## సుందరమూర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రేణిగుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే శ్రీకాళహస్తి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ బియ్యపు మధుసూదన్ రెడ్డి మంగళవారం రేణిగుంట ఎంపి టిసి సుందర మూర్తి తండ్రి దుర్గాచలం ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి అశ్రున యనాలతో నివాళులు అర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రధాన సానుభూతి తెలపడంతో పాటు కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు రేణిగుంట పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్, లోహినాథ్, ఇన్బానాధన్, నాగేషం తదితరులు ఉన్నారు.

## తారా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌చే ఉచిత వైద్య శిబిరం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేది నుంచి 17వ తేది వరకు పది రోజులు పాటు తారా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ డే పురస్కరించుకొని తిరుపతి ప్రజలకు స్థానిక మారుతీ నగర్, శ్రీ కన్వెన్షన్ రోడ్డు, కొర్లగుం టలోని తారా హాస్పిటల్‌లో 7వ తేది మంగళవారం నుంచి 17వ తేదీ వరకు కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ చెకప్,అల్ట్రా సౌండ్ స్కానింగ్, యూరోఫ్లోమెట్రీ, యూరియా క్రియేటిన్ పరీక్షలతో పాటు బీపీ, షుగర్, యూరాలజీ కన్సల్టెన్సీ దాదాపు 3 వేల రూపాయలు విలువచేసే ఈ పరీక్షలు అన్నీ కూడా పూర్తి ఉచితం గా అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తీవ్ర డొక్కనొప్పి, మూత్ర విసర్జనలో మంట, మూత్రంలో రక్తం, తరచుగా మూత్ర విసర్జన (ముఖ్యంగా రాత్రిపూట), బలహీనమైన లేదా నెమ్మదిగా వచ్చే మూత్రం, మూత్రాన్ని ఆపుకోలేకపోవడం, మూత్రం పూర్తిగా ఖాళీ కానట్లు అనిపిం చడం లాంటి సమస్యలు ఉన్నవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఫ్రీ రిజిస్ట్రేషన్ కొరకు 9160000622, 08772270900 నెంబర్లను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## టీటీడీ స్విమ్స్ డైరెక్టర్‌ను కలిసిన

టీటీడీ స్టాఫ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్‌నాయకులు

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



టీటీడీ స్విమ్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికులు దాదాపు ఒక సంవత్సరం నుండి తమ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటం కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీటీడీ స్టాఫ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (సిఐటియు) నాయకులు, కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫ్రంట్ ప్రతినిధులు టీటీడీ స్విమ్స్ డైరెక్టర్‌ను కలిసి కార్మికుల సమస్యలను వివరించారు. ప్రస్తుతం శానిటేషన్ డిజిగ్నేషన్‌లో పనిచేస్తున్న వారిని వారి పనికి అనుగుణంగా స్ట్రెచర్ బాయ్‌లు, వార్డ్ బాయ్‌లు, పేషెంట్ కేర్ అసిస్టెంట్లుగా హోదా మార్చి, తగిన వేతనాలు చెల్లించాలని, యూనిఫామ్‌లు అందించాలని కోరారు. అలాగే, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన డైరెక్టర్ సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఫ్రంట్ నాయకులు గోల్కొండ వెంకటేశం, కాటా గుణశేఖర్, నైనార్ పద్మనాభం, ఎస్. వెంకటముని రాజు, శివయ్య, గోపి, రమేష్, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం

వడమాలపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



వడమాలపేట మండలం ఎస్‌వీపురం రెవెన్యూ పరిధిలోని చెంచులక్ష్మి అమ్మవారి గుడిప్రాంగణంలో మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. మామిడిరైతులకు ఆత్మ పథకం ద్వారా మామిడి సాగులో మెలకువలు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపైన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు, బీటీటీ కన్వీనర్ కె.లక్ష్మిదేవి, చీని నిమ్మ పరిశోధన స్థానం తిరుపతిలో కీటక శాస్త్రవేత్త ఎల్.రంజిత్‌కుమార్ హాజరై రైతులకు మామిడిలో చేపట్టాల్సినటువంటి యాజమాన్య పద్ధతులు, సమగ్ర ఎరువులు యాజమాన్యం పురుగు మందు పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోతకు ముందు తరువాత చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మామిడి కాయలకు కవర్లు వాడే పద్ధతిని, మామిడిలో పండు ఈగ నివారణ చర్యలు పండు, ఈగ మిథైల్ యూజినాల్ ఏరల ఎకరానికి 8 చొప్పున పెట్టుకోవాలని రైతులకు తెలియజేశారు. ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన రైతులకు సర్టిఫికెట్స్, కిచెన్ గార్డెన్ కూరగాయల విత్తనాల కిట్టు రైతులకు అందజేశారు. పుత్తూరు ఏడీఏ లక్ష్మిదేవి, వడమాలపేటవ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్, ఎస్‌వీ పురం ఉద్యానవన సహాయకులు బి.మోహన్‌రాజా, రైతులు పాల్గొన్నారు.

## కుంబాభిషేకంతో గుడిమల్లం ప్రత్యేక గుర్తింపు రావాలి! ఎంఎల్ఏ

ఏర్పేడు,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతుందని ఏర్పేడు మండలంలోని గుడిమల్లం ఆలయం కుంబాభిషేకంతో ఆలయ దిశ దెశ మారాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించారు. మంగళ వారం ఆయన ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు,ఇఓ రామచంద్రారెడ్డిలతో సమీక్షించారు. ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధిని అలాగే ఎవరెవరిని ఆహ్వానించారో ఇరువురు ఎంఎల్‌ఏకు వివరించారు. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల్లోని ప్రముఖులతో పాటు పొరుగురాష్ట్రంలోని అతిధులకు ఆహ్వానాలు అందించినట్లు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. అలాగే ఉత్సవాల నిర్వహణకు సంబంధించి బడ్జెట్ ను కూడా వివరించారు. ఐదు రో జుల పాటు నిర్వహించే సంబరాల వివరాలను కూడా వివరించారు. ఇప్పటికే ఉన్నతాధికారులను అలాగే సినీ ప్రముఖులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని పలువురు అతిధులకు ఆహ్వానించినట్లు తెలిపారు. కకుంబాభిషేకానికి విశేష ప్రచారం నిర్వహించాలని ఎంఎల్ఏ సూచించరు. పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల్లో ప్రచారం నిర్వహించాలని ఆలయ ప్రాశస్త్యంతో పాటు ప్రత్యేక బుక్‌లెట్‌లను తయారు చేసి ప్రచారం నిర్వహించాలని సూచించరు. ఆలయానికి సంబంధించి ఎప్పుడు కుంబాభిషేకం జరిపారో తెలియదు కానీ ఈ తరానికి ఆలయ కుంబాభిషేకం బాగా తెలిసేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఐదు రోజుల పాటు కకుంబాభిషేకానికి వచ్చే భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ఎంఎల్ఏ సూచించారు. అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. వచ్చిన అతిధులకు బస భోజన వసతులు కల్పించాలని సూచించారు.కుంబాభిషేకానికి శ్రీకాళహస్తీశ్వరాలయం సహాయ సహాకారాలను అందిస్తామని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సూచించారు.

# తిరుపతి డివిజన్

## ఆక్రమణలను అడ్డుకోవడంలో రెవెన్యూ విఫలం

సిఐడి, ఏసిబితో విచారణ జరిపించాలి..!

చంద్రగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



కాలువ భూముల ఆక్రమణలను అడుకోవడంపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైనట్లు సామాజిక కార్యకర్త తుమ్మ ఓంకార్, జనసేన నాయకుడు తపసి మురళి రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్ శివరామసుబ్బయ్యకు వినతి పత్రం అందజేశారు. చంద్రగిరి, తొండవాడ గ్రామపంచాయతీల పరిధిలో కాలువ భూముల ఆక్రమణలపై హైకోర్టుకు సరైన ఆధారాలు సమర్పించకపోవడంలో రెవెన్యూ విఫలం కావడంతో కోర్టు ఎక్స్ పార్టీ ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణలో నిర్లక్ష్య వైఖరిని అవలంభించిన రెవెన్యూ అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ అంశంపై తహశీల్దార్,ఆర్‌డిఓ, కలెక్టర్, ప్రభుత్వ న్యాయవాదుల పాత్రపై సిఐడి, ఏసిబితో విచారణ జరిపించాలని కోరారు.

## పునుల పరోగతిపై ఎంఎల్ఏ పులివర్తి నాని పరిశీలన

చంద్రగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మండల పరిషత్ కార్యాలయ భవనం, కైలాష్‌ధామం పనుల పురోగతిని మంగళవారం ఎంఎల్ఏ పులివర్తి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు పనుల దశలను వివరించగా ఎంఎల్ఏ పలు సూచనలు చేశారు. నాణ్యతాపరంగా రాజీ పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అభివృద్ధి కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధిలో

అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం

పులిచెర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పంచాయితీ అభివృద్ధికి పంచాయితీ అభివృద్ధి అధికారి, సిబ్బంది, పంచాయితీ కార్మికులు సేవలు ప్రశంసనీయమని చిత్తూరు డివిజన్ అభివృద్ధి అధికారి రవికుమార్ అన్నారు. పులిచెర్ల మండలంలోని కల్లూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రమణయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పంచాయతీలో 2025 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 2026 మార్చి 31వ తేదీ వరకు పంచాయతీకి రావలసిన ఇంటి పన్నులు. రూ 20 లక్షలు వసూలు చేసి నూరు శాతం రికార్డు సాధించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. పంచాయితీ అభివృద్ధి అధికారి రవికుమార్ అందర్నీ ప్రశంసించారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి అధికారి రమణయ్య, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, మధు, కంప్యూటర్ ఆపరేటర్స్ రమణి, ప్రసన్న, పూర్ణ, పంచాయతీ కార్మికులను సన్మానించి అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతృ ఆరోగ్యం, పోషణపై అవగాహన

పులిచెర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం కలిసి ముందుకు – శాస్త్రానికి మద్దతుగా నిలుద్దాం అనే అంశంను పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎల్లంకివారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతృ ఆరోగ్యం, పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు, గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులకు గర్భధారణ సమయంలో సమయానికి నమోదు, అంటెనాటల్ పరీక్షలు, సమతుల ఆహారం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, రక్తహీనత నివారణ, సురక్షిత ప్రసవం, పుట్టిన శిశువుకు ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు ఇవ్వడం మరియు శిశువులకు సమయానికి టీకాలు వేయించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదనంగా గర్భాశయ గర్భద్వార క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ టీకా అందుబాటులో ఉండి, 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే డిజిటల్ ఆరోగ్య సేవలలో భాగంగా డీఐఎస్సీ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించబడింది. పిహెచ్‌సికి వచ్చే ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోన్ తీసు కుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. పి. ఎల్లయ్య, డా. వి. రమ్యశ్రీ, జి. రామచంద్ర (ఎంపిహెచ్‌ఇఓ), పి. శారదమ్మ (ఎంపిహెచ్‌ఎస్‌ఎఫ్), ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఆ కార్యక్రమం ముగింపులో ప్రజల సందేహాలను నివృత్తి చేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించారు.

## హోదా పెంచి.. జీతం తగ్గిస్తే ఎలా సార్..

గ్రేడ్ 5 కార్యదర్శుల మొర – డిడిఓ రవికుమార్‌కు వినతి

పులిచెర్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



పంచాయతీలలో ఎంతో కష్టపడుతున్నామని, ఎప్పుడు లేని విధంగా నూరు శాతం ఇంటి పనులు వసూలు చేశామని, కార్యదర్శి పంచాయతీ అభివృద్ధి అధికారి కావడం సంతోషమని గ్రేడ్ 5 కార్యదర్శులు అన్నారు. గ్రేడ్ ఐదు నుంచి గ్రేడు మూడుకు మార్పు చేయడం శుభ పరిణామం. అన్ని బాగున్నాయి. చివరలో జీతం తగ్గిస్తూ జీవో ఇస్తే ఎలా అంటూ పులిచెర్ల మండలంలోని గ్రేడ్ 5 కార్యదర్శిలు ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం డిడిఓ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి మా సమస్యలను సూచించాలని డిడిఓను కోరారు.

## దేశ ఐక్యత, సమగ్రత, భద్రతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర గొప్పది

భారత్ భారతి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పత్రాలే

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :




రాష్ట్రీయ సేవా సమితి (రాస్) సేవ నిలయం, అన్నమయ్య మార్గ్, తిరుపతిలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. భారత్ భారతి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పత్రాలే ముఖ్యఅతిథిగా విచ్చేసి వల్లభాయ్ పటేల్ జీవితం ఎంతోమందికి ఆదర్శమని, ముఖ్యంగా దేశ ఐక్యత,సమగ్రత, భద్రతలలో ఆయన పాత్ర గొప్పదని దేశంలో ఎన్నో సంస్థానాలను విలీనం చేసిన ఉక్కుమనిషి అని , గుజరాత్ లో జన్మించి గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొని దేశ తొలి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా అనేక సేవలను అందించి భారతరత్న సాధించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. రాస్ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం, వికలాంగుల కార్యక్రమాలు గొప్పగా అందిస్తున్నారని తెలియజేసినారు. తదుపరి వికలాంగుల కార్యక్రమంలో వార్షిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఇందులో మానసిక బుద్ధిమాంద్యులు, వినికిడి సమస్య ,నడవలేని వారు నిర్వహించిన జానపద సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నది. విద్యార్థులు అందరికీ రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం బహుమతులు అందజేసినారు. ప్రతి సంవత్సరం వికలాంగుల సాంస్కృతిక కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని తెలిపినారు. సుమారు 200 మంది పాల్గొన్న కార్యక్రమంలో భారత్ భారతి సంస్థ దక్షి ణ భారత కోఆర్డినేటర్ మీనాక్షి పద్మనాభం రాజ్ సంయుక్త కార్యదర్శి మమత, డైరెక్టర్ నాగరాజు, డాక్టర్ నందిని, కవిత, అరుణ ఏంజెల్ ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజనులకు న్యాయం దిశగా తహసిల్దార్ అడుగులు

- ప్రభుత్వ ఆక్రమిత భూములపై కన్నెర్ర
- మంద బైలు భూములపై నిషేధాజ్ఞలు



చిట్టమూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: చిట్టమూరు మండల పరిధిలోని అరవపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న దరఖాస్తు గ్రామంలోని గిరిజనుల నివేసిన స్థలాలకు సంబంధించి కాలనీ వాసులు పడుతున్న కష్టాలను స్వయంగా తెలుసుకున్న తాసిల్దార్ రామయ్య వారికి నివేసిన స్థలాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. గత నెల 31 తేదీన మండల అధికార బృందం చే గిరిజన కాలనీలో పౌరుహక్కుల దినోత్సవం నిర్వహించిన తాసిల్దార్ రామయ్య అక్కడ కాలనీవాసులు పడుతున్న కష్టాలను స్వయంగా అర్జీలు ద్వారా సేకరించి వారికి మెరుగైన వసతులే లక్ష్యంగా కృషి చేస్తుండడం పట్ల గిరిజనులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం వీఆర్వో కోటయ్య, సర్వేర్ సురేంద్రబాబు, విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గురవయ్య, వెల్ఫే రెస్టారెంట్ వినోద్ తదితరులతో గ్రామంలో పర్యటించి అక్కడున్న మంద బైలు ఆక్రమణ భూములను గుర్తించి సర్వే చేపట్టారు. గిరిజన కాలనీకు అత్యంత సమీపంలోనే ఉన్న సర్వే నంబర్ 1212 లోని 6.25 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. కాలనీలో సుమారు 15 కుటుంబాలు వారు స్థానికంగా చిన్నచిన్న గుడారాల్లో నివాసం ఉంటుండగా మరో 15 కుటుంబాలు ఉండేందుకు జాగాదు చోటు లేక వ్యాపారాల నిమిత్తం బయట గ్రామాల్లో తిరుగుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికే గిరిజనుల స్థలాలను తో పాటు మంద బైలు భూమిని గడ్డివాములు పంట పొలాలుగా మార్చేసిన స్థానికంగా ఉన్న కొంతమంది అగ్రవర్ణాల వారు గత రెండు రోజుల క్రితం గిరిజనుల పక్కనే ఉన్న భూమిని సైతం జెసిపిలు ట్రాక్టర్ల సహాయంతో చదును చేసి అధికారులకు సవాల్ విసిరారు. దీంతో మరోమారు తాసిల్దార్ కు మొరపెట్టుకున్న గిరిజన వాసుల నమ్మకాన్ని వమ్ము చేయక వెంటనే తమ అధికార బృందాన్ని గ్రామంలోకి పంపి సమగ్రంగా సర్వే చేపించి త్వరలోనే గిరిజనులందరకు నివేశన స్థలాలు అందేలా చర్యలు చేపట్టడం ఆయన పనితీరుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చునని పలువురు చెబుతున్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఘనంగా సర్పంచ్ వార్డ్ మెంబర్ సన్మానం



దొరవారిసత్రం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక గ్రామసర్పంచ్ కామరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది అక్కరపాక సర్పంచ్ అయినటువంటి కామరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జ్ఞానేందర్, మధు, సెక్రెటరీ ముని కృష్ణయ్య, అరుణ్, రాజ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది వ్యవసాయ అధికారి గౌస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెంకటగిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని పాత ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లో వెంకటగిరి నియోజకవర్గ మాజీ కన్వీనర్ టీటీ మని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మోడిపోయిన శ్రావణ్ కుమార్ యాదవ్, యోగేశ్వర నాయుడు, గోపాల్ నాయుడు, దశరథ రామిరెడ్డి, సుబ్రమణ్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారుల చేయడం కోసమే...



బాలాయపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మహిళలను లక్షాధికారులు చేసేందుకు ఎదురు తోటల పెంపకం కార్యక్రమం చేపట్టినట్లు ఎల్ హెచ్ డిపిఎం వెంకటేశ్వర్లు తెలిపారు.మండల సమాఖ్య కార్యాలయంలో వెదురు తోటల పెంపకం శిక్షణా కార్యక్రమం డిజిటల్ ప్రొజెక్టర్ పద్దతిలో జరిగింది. ఈ శిక్షణలో ఎల్‌హెచ్‌డిపిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెదురు తోటల పెంపకం ద్వారా మహిళలు అధిక లాభాలు సాధించవచ్చునని ఉన్నారు. ఒక మొక్క 22 రూపాయలు ఉంటుందని రైతులకు 60 మొక్కలు ఇస్తున్నట్లు తెలిపారు. తద్వారా రూ.1 లక్ష 50 వేల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. బాలాయపల్లి మండలంలో 1000 మంది రైతులకు వెదురు మొక్కలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఏపిఎం కిరణ్ మాట్లాడుతూ రైతులు మొక్కలు కొనుగోలు చేసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను సాగు చేసుకోవచ్చని అన్నారు. ఈ మొక్కలు కర్ణాటక నుంచి దిగుబడి చేసుకొని అందిస్తున్నట్లు తెలిపారు. 1500 మంది రైతులను లక్ష అధికారులు చేయడమే లక్ష్యమన్నారు.

## ఎదురు తోటల పెంపకం: ఎల్‌హెచ్‌డిపిఎం

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ కుసుమ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వెంకటగిరి, బాలాయపల్లి, ఎర్రవారిపాలెం, నాగలాపురం మండలాలను ఎంపిక చేసి వెదురు పెంపకం పై రైతులకు శిక్షణ కార్యక్రమం ఇచ్చినట్లు తెలిపారు. వెదురు చెట్లు 40 సంవత్సరాల పాటు పెరుగుతాయని అన్నారు. వెదురు మార్కెటింగ్ కూడా మహిళా సంఘాలుగా ఏర్పడి రేటును నిర్ణయించి ఎగుమతులు చేసుకోవచ్చు నన్నారు. మార్కెటింగ్ కు అవసరమైతే సహాయ సహకారాలు ఇస్తామని తెలిపారు. ఈ శిక్షణను సీసీలు, వీఏవోలు, ఎఫ్‌పిఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, ఏపిఎం కిరణ్, ఏపీఎంఎఫ్‌పిఓ ద్రాక్షాయని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యులకు ఘన సన్మానం



నాయుడుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకాటి గౌతమ్ రాజ్,డాక్టర్ శ్రీపతి బాబులను జనసేన పార్టీ ప్రజల కష్టమే తన కష్టమని భావించే జన సైనికుడు సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి, నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు. మంగళవారం నాయుడుపేట ఆర్అండ్‌బి అతిథి గృహంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకాటి గౌతమ్ రాజ్, శ్రీపతి బాబులకు ఉయ్యాల ప్రవీణ్ శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలును అందజేసి, ఘనంగా సన్మానించి,ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు, బాలుశెట్టి. కుంపటి శీను, సతీష్. రెడ్డి శ్రీనివాసులు, మున్నా, శేఖర్, కోటి, జనసేన పార్టీ వీర మహిళలు హేమలత, రోహిణి, సుమతి రావు, తదితరులు ఉన్నారు.

## స్విమ్స్ కార్మికుల పోరాటానికి విద్యార్థి సంఘాల మద్దతు

- 40వ రోజుకు చేరుకున్న పోరాటం
- యాజమాన్య నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆగ్రహం



తిరుపతి హెల్త్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: స్విమ్స్ కార్మికులు చేస్తున్న న్యాయ మైన పోరాటం మంగళవారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. 40 రోజులుగా కార్మికులు నిరంతరంగా పోరాటం చేస్తున్నప్పటికీ, స్విమ్స్ యాజ మాన్యం కళ్ళుండి చూడనట్టు, చెవులుండి విననట్టు పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం తీవ్రంగా ఖండనీయం. ఈ నేపథ్యంలో నేడు తిరుపతి నగరంలోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు స్విమ్స్ ప్రాంగణం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు చేరుకొని తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, యూనివర్సిటీ ఇంచార్జి చిన్న, ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, జిల్లా అధ్యక్షులు శ్రీధర్, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సుందర్ రాజు, గిరిజన జన సమాజ్ అధ్యక్షులు మహేంద్ర నాయక్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జ్యోతి ప్రకాష్, ఏపీ విద్యార్థి హక్కుల అసోసియేషన్ అధ్యక్షులు ముని తదితరులు మాట్లాడుతూ విద్యార్థి–కార్మిక ఐక్యతే సమాజానికి బలమైన పునాది. మా తల్లిదండ్రులు కష్టపడి మమ్మల్ని చదివిస్తుంటే, ఆ కష్టం విలువ మాకు తెలుసు. అదే విధంగా మీరు ఎండలో, గాలిలో, కష్టాల్లో 40 రోజులుగా పోరాటం చేస్తుంటే యాజమాన్యం స్పందించక పోవడం అన్యాయం మాత్రమే కాదు, అమానుషమని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు అమాంతం పెరిగి సాధారణ జీవనం భారంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం రూ.13,500 వేతనంతో ఒక కార్మికుడు కుటుంబాన్ని ఎలా పోషించగలడు పిల్లల విద్య, ఇల్లు అద్దె, నిత్యావసర ఖర్చులు ఎలా భరించగలడు అనే ప్రశ్నలను విద్యార్థి నాయకులు గట్టిగా లేవనెత్తారు. వెంటనే వేతనాలు పెంచాలని, శానిటేషన్ హోదాను రద్దు చేయాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు విద్యార్థి సంఘాలు పూర్తిస్థాయి మద్దతు ఇస్తాయని, అవసరమైతే నగరవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా స్విమ్స్ యాజమాన్యం మొండి వైఖరిని విడిచిపెట్టి కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఐక్యంగా మరింత ఉధృతమైన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, గోపి, బి. వెంకటేష్, మునేంద్ర, పి. వెంకటేష్, మునికృష్ణ, జైచంద్ర, రాజా, కోటయ్య, రామకృష్ణ, జయమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని దుర్మరణం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని నూకలపాలెం గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హరీష్ (27) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. నెల్లూరు వేదాయపాలెంకు చెందిన హరీష్ తన మిత్రుడు ప్రభాస్‌తో కలిసి మోటార్‌బైక్‌పై సూళ్లూరుపేట మీదుగా శ్రీకాళహస్తికి వెళుతుండగా నూకలపాలెం సమీపంలో మోటార్‌బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న వెల్డింగ్ షాపును ఢీకొంది. ఈ ప్రమాదంలో హరీష్ అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన ప్రభాస్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సూళ్లూరుపేట తహశీల్దార్ బదిలీ

సూళ్లూరుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: సూళ్లూరుపేట తహశీల్దార్‌గా పనిచేస్తున్న పి.గోపీనాథ్‌రెడ్డిని చిల్లకూరుకు బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గోపీనాథ్‌రెడ్డి సూళ్లూరుపేట నుంచి రిలీవ్ అయి చిల్లకూరులో బాధ్యతలు చేపట్టారు. పరిపాలన ప్రక్రియలో భాగంగా బదిలీ జరిగినట్లు తెలిసింది. సూళ్లూరుపేట తహశీల్దార్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు.

## ట్రాఫిక్ నియంత్రణ పటిష్ట చర్యలు:ఎస్ఐ

నాయుడుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ భాను ప్రసన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో దుకాణాల ఎదుట ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేసుకోవాలని దుకాణదారులకు ఎస్ఐ భాను ప్రసన్న సూచించారు. ద్విచక్ర వాహనదారులు దుకాణాలు ఎదుట పార్కింగ్ చేసే సమయంలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు భాను ప్రసన్న వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఇటు ప్రజలు అటు వాహనదారులు, దుకాణాదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ భానుప్రసన్న ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల బారినపడి ద్విచక్రవాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని అట్టివారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

## డ్రగ్స్‌కు స్వస్తి పలకండి...భవిష్యత్తును కాపాడుకోండి

విద్యార్థులకు దండి సైకిల్ యాత్ర సూచన



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మనిషి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని, ఈ దశలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి నుంచి పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాకు బయలుదేరిన దండి మార్చ్ 2.0 సైకిల్ రన్ సూచించింది. సోమవారం తిరుపతి నుంచి బయలుదేరిన దండి సైకిల్ యాత్ర రాత్రికి శ్రీకాళహస్తి చేరింది. ఇక్కడి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో బస చేసిన నిర్వాహకులు మంగళవారం ఉదయం పానగల్‌లోని ఆర్‌పిబియస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్చ్‌లో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ నేడు విద్యార్థులు చాల చోట్ల మత్తు పదార్థాలకు లోనౌతు న్నారని దాని వల్ల వారు నష్టపోవటం కాకుండా కుటుంబాలు చిన్నాభిన్నమౌతాయని గుర్తించాలన్నారు. అంతేకాక విద్యార్థి దశలో తల్లిదండ్రులు ఎంతోజాగ్రత్తగా కంటి రెప్పలా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలకు పంపి తల్లిదండ్రులు తమ బాధ్యత పూర్తి అయినట్లు వ్యవహరించరాదన్నారు. తమ పిల్లల కదలికలను గమనించి వారిని సన్మార్గంలో నడిపించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మార్చ్ నాయకుడు విజయ్ కలాం పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వన్‌టౌన్ సిఐ ప్రకాష్‌కుమార్ మట్లాడుతూ డ్రగ్స్ వాడకం చట్టరీత్యానేరమని అయితే కొందరు యువకులు మత్తుకు బానిసలై నేరస్థులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.వారికి అవగాహన లేకుండా ఇలా చేస్తున్నారని వారిని క్రమశిక్షణలో పెంచాలని సూచించారు. యువతకు బంగారు భవిష్యత్తు ఉందని దానిని ముళ్ళబాటగా మార్చుకొని జీవితంలో ఇబ్బందులు పడరాదని సూచించారు. టూటౌన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసలైతే వారి కుటుంబాలే కాకుండా సమాజం నష్టపోతుందని హెచ్చరించారు. విద్యార్థిదశలో చదువు,ఆటలపై శ్రద్ధతో ముందుకు నడడాలని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.పోలీసు సిఐలు, వారి సిబ్బంది యాత్ర నిర్వహిస్తున్న విజయ్‌కాలంను సత్కరించి వీడ్కోలు పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య పర్యవేక్షణలో నిర్వహించారు.

## శివయ్యసేవలో సినీ బృందం



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: దక్షిణ కైలాసం గా ప్రఖ్యాతి గాంచిన వాయు లింగేశ్వరుడు స్వయం భువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న స్వామి సన్నిధికి భక్తులతో పాటు అతిథుల తాకిడి అధికంగా ఉంది. మంగళవారం సినీ బృందం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సినిమా నిర్మాత ఎంఎస్‌రాజు, గాయకుడు శ్రీమను, నటుడు కార్తీక్‌లు ఓ బృందంగా వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవి వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్దవేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో బోర్డు సభ్యుడు వాకచర్ల గురప్పశెట్టి ఉన్నారు.

## రామకుప్పంలో వైభవంగా పుష్ప పల్లకి సేవ



రామకుప్పం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మండల కేంద్రంలో వెల సి ఉన్న అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా చివరి రోజైన సోమవారం రాత్రి వైభవంగా పుష్ప పల్లకి సేవ నిర్వహించారు. స్వామివార్లకు పుష్పయాగం నిర్వహించారు. సాయంత్రం విఘ్నేశ్వర స్వామి, అన్నపూర్ణానంబ కాశీ విశ్వేశ్వర స్వామి, పద్మావతి వెంకటేశ్వర స్వామి, కోదండ రామస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, సల్లాపురెమ్మ, పోతల రాజు ఉత్సవ విగ్రహమూర్తులను వేద పండితులు సుందరంగా అలంకరించి ఉత్సవాలపై అధిరోహించారు. గ్రామ పురవీధుల్లో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ విహరింపజేశారు. భక్తాదులు అడుగడుగున కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు నిత్య అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చి శివనామస్మరణలతో మార్మోగించారు.

## ఈట్ స్ట్రీట్ లక్కీ డిప్ కచ్చాపి ఆడిటోరియంలో నిర్వహణ

కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న ఈట్ స్ట్రీట్ లక్కీ డిప్ బుధవారం కచ్చపి ఆడిటోరియం నందు నిర్వహించనున్నామని కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ నిధులతో తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా 14 షాపులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ దుకాణాల నిర్వహణ కొరకు ఐదు రోజుల పాటు ధరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. మంగళవారం సాయంత్రానికి దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. నగరపాలక సంస్థ కార్యాలయం నందు లక్కీ డిప్ నిర్వహించాలని ముందుగా నిర్ణయించినా దరఖాస్తుదారులు ఎక్కువ కావడం వలన కచ్చపి ఆడిటోరియంకు మార్చామని తెలిపారు. బుధవారం 11 గంటల నుండి కచ్చపి ఆడిటోరియం నందు లక్కీడిప్ నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు హాజరై నగరపాలక సంస్థ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కమిషనర్ తెలిపారు.

## ముత్యాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు...జాతర సంబరాలు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం నుంచి జాతర సంబరాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. జాతర శ్రీకారానికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ ఆలయడెప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు కొలా విశాల, వాకచర్ల గురప్పశెట్టి,సిహెచ్ శైలజ, మాజీ బోర్డు సభ్యురాలు బూడిదవాకం రేణుకాదేవి హాజరు కాగా ధూప,దీపనైవేద్యాలు,పుష్పపాలతో అలంకరించారు. మంగళ వారం మైల ముగ్గు, శేషపాన్పు నిర్వహించారు.

**సారె బహూకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంకు అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతరకు మహిళా భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆలయం మహిళాభక్తులతో కిట కిట లాడింది. సాధారణంగానే మంగళవారం అమ్మవారికి ఆలయానికి పట్టణంలోని నలుమూలల నుంచి మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.జాతరకు ఇక జనమేజనం అన్నట్లు మారింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వ రాలయం నుంచి సారెను ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ సారధ్యంలో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకొచ్చారు. ముత్యాలమ్మకు సమర్పించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తరువాతపోతురాజు, గెరిగెలకు పూజలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ హేమామాలిని, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, సుదర్శనం రెడ్డి, దుర్గ,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మేనెల 5నుండి గంగమ్మజాతర



తిరుపతి,ఏప్రిల్ 7ప్రభాతవార్త: తిరుపతి నగరగ్రామదేవత తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలకు సిద్ధమవుతోంది. మే నెల 5నుండి 12వరకు వారంరోజులు వైభవంగా ఆలయ కమిటీ నిర్వహించనుంది. ఈ మేరకు గంగమ్మ జాతర్ల నెల మొదలు కానుండటంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌ని తాతయ్య గంగమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, సభ్యులు,ఈఓ ఎజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. అనంతరం ఆలయ అర్చకులు కలెక్టర్‌కు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాకాసా సినిమా చందన సినిమా థియేటర్లో సందడి



రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: రాకాసా సినిమా విడుదలైన అన్ని కేంద్రాలలో ప్రేక్షకులు చక్కటి ఆదరణ ఇస్తున్నారని ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ను చూడకుండా సినిమా హాల్లోకి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి తమ సినిమా రాకాసా ను విజయవంతం చేస్తున్న ప్రేక్షక దేవుళ్లకు జోహార్లు అర్పిస్తున్నామని హీరో సంగీత శోభన్ అన్నారు. ఈ సందర్భంగా సినిమా థియేటర్ యజమాని అంజిరెడ్డి ఆధ్వర్యంలో రాకాసా సినిమా సక్సెస్ టూర్ ను ప్రత్యేకంగా చందన సినిమా హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా హీరో,హీరోయిన్లు అందరూ సినిమా హాలు నందు సందడి చేశారు. అనంతరం సినిమా హీరోను చూసిన వెంటనే సినిమా హాల్లోని ప్రేక్షకులు వీళ్లలు, చప్పట్లతో కేరింతలు కొట్టారు. జబర్దస్త్ శీను మాట్లాడుతూ ఈ సినిమా నిర్మాత కొణిదెల నిహారిక గొప్ప సినిమాను నిర్మించి ప్రేక్షకులకు అందించినందుకు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు సినిమా ప్రేక్షకులు సినిమా యూనిట్ తో ఫోటోలు తీసుకొని చందన థియేటర్ నందు విజయోత్సవ ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ నయన్ సారిక, థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు వేగవంతం

## జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామనమూర్తి, సదరన్ రైల్వే అధికారులు తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు, తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ 2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ 1,2, 3 కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి శ్రీకాళహస్తి, ఏర్పేడు పూడి, గుమ్మడి పూండిగూడూరు, గూడూరురేణిగుంట, తిరుపతి కాట్పడి అర్కొనం రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేటరేణిగుంట, , రేణిగుంట కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ , ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవి అలంకారప్రాయం కాదు బాధ్యత: ఎం. వేదమూర్తి..

రేణిగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త.



పదవి అలంకారప్రాయం కాదని బాధ్యతను పెంచిందని గుంతకల్లు డివిజన్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రెటరీ వేదమూర్తి అన్నారు. నాందేడ్ లో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో రేణిగుంట బ్రాంచ్ 2 సెక్రెటరీ వేద మూర్తి డివిజనల్ డిప్యూటీ సెక్రటరీగా ఏకగ్రీవంగా నియమించబడ్డారు. 18 సంవత్సరాలు ఎంప్లాయిస్ సంఘ్ కు చేసిన సేవలకు గాను ఆయనకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించడం కోసం పోరాటాల కైనా సిద్ధమన్నారు. తనకు బాధ్యతాయుతమైన పదవి లభించడం ఆనందంగా ఉందని సంఘ్ జాతీయ సెక్రెటరీ మర్రి రాఘవయ్య స్ఫూర్తితో బాధ్యతాయుతంగా తన పదవికి వన్నె తెస్తానన్నారు.

## ఊరి బడిని రక్షించుకుందాం..

పెనగలూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త




రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం తల్లి ఒడి లాంటి ఊరి బడి ఉనికి కాపాడుకోవాలని యుటిఎఫ్ ఇచ్చిన పిలుపుకు స్పందించి పెనగలూరు మండలం ఇ. హరిజనవాడ పాఠశాల ఉపాధ్యాయురాలు డి. పద్మశ్రీ ముందస్తు అడ్మిషన్ల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత, సదుపాయాల తో కూడిన ప్రత్యేక కరపత్రాలు, బ్యానర్, పోస్టర్స్ ముద్రించి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి తల్లిదండ్రులు, సంరక్షులతో మాట్లాడి వారి పిల్లలను ఊరిబడిలో చేర్పించమని విజ్ఞప్తి చేయడం జరిగింది.కన్నతల్లి లాంటి ఊరిబడిని కాదని వదిలేయకండని ప్రభుత్వ బడి ఊరి హక్కు అని తెలియజేయడం జరిగింది. మెరుగైన బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థుల చదువుకు కృషి చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.పని సంస్కృతిని పెంచుకొని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని అభివృద్ధి చేస్తామని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ బడిని బాగు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందనీ అందరం కలిసి కట్టుగా పనిచేసి ఊరిబడిని కాపాడుకునే మహోద్యమంలో తమ వంతు భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు.బడి రక్షణ కోసం ప్రజా చైతన్యం పోగేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. హరి ప్రసాద్,మండల అధ్యక్షులు పి.శ్రీనివాస కుమార్, ప్రధాన కార్యదర్శి యం. నరసింహారావు, సహాధ్యక్షురాలు జి.వాణి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. సురేంద్ర, మండల కార్యదర్శి హసనయ్య,అంగన్ వాడి ఉపాధ్యాయిని, పాఠశాల కమిటి చైర్మన్ రామ్మోహన్, పాఠశాల ఆయా,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థలాన్ని కాపాడండి : విద్యార్థుల ఆందోళన

ఏర్పేడు,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని చెల్లూరు ప్రాథమిక పాఠశాల స్థలాన్ని అక్రమణ దారుల నుంచి కాపాడాలని మంగళవారం పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. సుమారు వంద సంవత్సరాల చరిత్రకల్గిన పాఠశాలకు సంబంధించిన మైదానాన్ని ఆక్రమించుకోవటం గమనించదగ్గ విషయం. అయితే ఈ పాఠశాల స్థలానికి సంబంధించి కోర్టులో వివాదం నడుస్తుండగా రేణిగుంట సబ్రిజిస్ట్రార్ రిజిస్టర్ చేయటం గమనిస్తే ఆశాఖ తీరు తెన్నులు అర్థమౌతుంది.మంగళవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్లకార్డులు చేతపట్టుకొని 'సేవ్మై స్కూల్ సేవ్ మై గ్రౌండ్' అంటూ నినాదాలు చేసారు. అదికారులు స్పందించి పాఠశాల స్థలాలను కాపాడాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆందోళన కారులు ఆక్రమణలకు సంబంధించి మాట్లాడుతూ సర్వే నెంబర్ 23/1లో సుమారు 66 సెంట్ల విస్తీర్ణం స్థలం బ్రిటిష్ కాలం నుంచి పాఠశాల పేరుమీద ఉన్నట్లు వివరించారు. 1966లో ఇదే సర్వే నెంబర్లో ప్రభుత్వ పాఠశాలకు చెంది నదిగా రికార్డులున్నాయన్నారు. 2025 జూలైనెలలో కొందరు వ్యక్తులు సంబం దించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు.ఈ స్థలానికి సంబధించి సమగ్ర విచారణ జరిపి కాపాడాలని కోరారు.

## తెలుగుదేశంచే భారీ బైక్ ర్యాలి

తొట్టంబేడు,ఏప్రిల్ 7 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి సారథ్యంలో మంగళవారం రాత్రి శ్రీకాళహస్తి పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలిని నిర్వహించారు.ర్యాలి ఎపి సీడ్స్ కార్పరేషన్ నుంచి ప్రారంభమైంది. బుల్లెట్ నెక్కి ఎంఎల్ఏ సుధీర్రెడ్డి ముందుకు వెళుతుండగా కార్యకర్తలు కూటమి నాయకులు,కార్యకర్తలు మూడు పార్టీల జెండాలను బైక్లపై పరుగులు తీసారు. ఈ సందర్భంగా సుధీర్రెడ్డి మాట్లాడుతూ 'రాజధానికి చట్టబద్దత కల్గించిన కూటమి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారన్నారు. ఐదేళ్ళు పరిపాలించిన ఘనులు వంద సార్లు ఢిల్లి గడప తొక్కి తనపై ఉన్న కేసులను గురించి మాట్లాడారు తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి పల్లెత్తుమాట మాట్లాడలేదన్నారు.కానీ ఒరెండేళ్ళలో ఇటు ముఖ్యమంత్రి అటు ఉప ముఖ్యమంత్రి ఢిల్లి పర్యటన వెళ్లినపుడల్లా రాజధాని గురించి సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్షాతో రాజధాని గురించి చర్చించారన్నారు. నేడు చట్టబద్దత రావటంతో అభివృద్ధి శరవేగంగా సాగుతుందన్నారు. ఓర్చుకోలేని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మతి స్థిమితం కొల్పోయి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఈ ర్యాలిలో ఎంఎల్ఏతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్నాయుడు, మీడియా ప్రతినిధి నాగమల్లి దుర్గా ప్రసాద్, జనసేన కు చెందిన దేవస్థానం చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్,బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## మానసిక ఒత్తిడి మానసిక బలహీనులను చేస్తుంది

రేణిగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మానసిక ఒత్తిడి మనుషులను మానసికంగా బలహీనులను చేసి ఆత్మహత్యలకు ప్రేరేపించే అవకాశం ఉందని సూసైడ్ ప్రివెన్షన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, ఇండియన్ క్యూ పి ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఫౌండర్ నెల్సన్ వినోద్ మోసెస్ వ్యాఖ్యానించారు. రేణిగుంట మండలం విమానాశ్రయం కు వెళ్లే మార్గంలోని శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల ఆసుపత్రి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నందు మంగళవారం విజయవాడ ఎన్టీఆర్ యు హెచ్ ఎస్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు మానసిక ఒత్తిడిల నియంత్రణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్సన్ వినోద్ మోసెస్, శ్రీ బాలాజీ మెడికల్ కళాశాలకు చెందిన పలువురు మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ అనవసరమైన ఆలోచనలు మానవులను కృంగదీస్తాయని అన్నారు. ప్రతి విషయాన్ని ప్రతికూల దృక్పథంతో చూడకుండా అనుకూల దృక్పథంతో పరిశీలించినప్పుడు విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు.

కార్యక్రమంలో శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల ఆసుపత్రి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డీన్ డాక్టర్ శివానందం దొడ్డమణి, హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అరుణ, డాక్టర్ మందని, డాక్టర్ మస్తాన్ శెట్టి, డాక్టర్ సింధూరం, శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల ఆసుపత్రి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు

# తిరుపతి డివిజన్

## దేవస్థానం ఇంజనీరింగ్ తీరే వేరయా!

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయం ఇంజనీరింగ్ సాంకేతిక పరిజ్ఞానే వేరయా! అన్నట్లు మారింది.నీడకు చక్కటి పందిళ్ళు వేయాల్సిన చోట షామియానాలు వేస్తారు. ఇక దక్షిణ గోపురం ఎదురుగా స్థపద మండపం వద్ద భక్తుల లగేజీ స్కానింగ్ సెంటర్ను ఏర్పాటు చేసారు.అక్కడకు లోపల వెళ్ళాలంటే ముందు డిటెక్టర్ను ఏర్పాటు చేసారు. అక్కడ ఇంజనీరింగ్ అధికారులు ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసారో ఏమో కానీ తిరుమల కొండ మెట్టు లాగా రెండు మెట్లు ఏర్పాటు చేసారు.దాంతో భక్తులు ఇందులొంచి వెళ్ళాలంటే మెట్లు ఎక్కినపుడు డిటెక్టర్ ఫేమ్ తలకు తగులుతుంది. నేలపై నుంచి వెళ్ళె సమయంలో చక్కగా ఉండేది. మరి ఏ కాంట్రాక్టర్ లబ్దికోసమో ఇక్కడ చెక్కతో తయారు చేసిన మెట్లను ఏర్పాటు చేసారు.ఇది ఎందుకు ఏర్పాట్లు చేసారో ఇంజనీర్లు, ముక్కంటీశునికే ఎరుక.

## నూనె కర్మాగారంపై ఫుడ్ విభాగం తనిఖీ

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పొలిమేరల్లోని ఓ వంట నూనె ప్యాకింగ్ ఫ్యాక్టరీని మంగళవారం కల్తీ నిరోధకశాఖ మున్సిపాలిటి సంయుక్తంగా తనిఖీ చేసారు.ఇక్కడ వాతావరణం అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తిరుపతి ఫుడ్ ఇన్సెపెక్టర్ జగదీష్, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్లు తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్లు చెబుతున్నారు.తనిఖీ చేసిన అధికారులు ఓ ప్రకటనలో కర్మాగారంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించలేదని ఇక వ్యాపారానికి సంబంధించిన కీలక పత్రాలు లేవని గుర్తించినట్లు వివరించారు.తనిఖీల సమయంలో ఆహార నమూనాలను సేకరించి వాటిని ప్రయోగశాలలకు పంపినట్లు వివరించారు.పరిశుభ్రతకు సంబంధించి సరిచేసుకొనుటకు నిర్వాహకులకు వారం సమయం ఇచ్చినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. గడువులోపల లోపాలు సరిదిద్దుకోవాలని సూచించినట్లు వివరించారు. లేని చో ల్యాబోరేటరీ ఫలితాల ఆధారంగా చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని వివరించారు.

## అంధ్రావనికి అమరావతి ఆయువుపట్టు!

తొట్టంబేడు,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ఆంధ్రావని అభివృద్ధికి అమరావతి ఆయువుపట్టు అని జగన్రెడ్డి ఐదేళ్ళ పాలనలో అంధకారంలో పడిన అమరావతి భవిష్యత్తు ఇక దేదీప్యమానంగా ఉంటుందని మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిసి తెలుగుదేశం నాయకులు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దశరధాచ్చారి, మిన్నల్ రవి మాట్లాడుతూ అమరావతికి చట్టబద్దత లభించటం జీర్ణించుకోలేక మతి స్థిమితం కోల్పోయి అవాకులు చెవాకులు పేలుతున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రావని అభివృద్ధికి అమరావతి అయువు పట్టుగా మారిందన్నారు.జగన్రెడ్డి పాలనలో రాజధానికి సంబంధించి మూడు ముక్కలాట ఆడిన జగన్రెడ్డి అధికారం కొల్పోయి కూడా అదే పాట పాడుతున్నారని ధ్వజమెత్తారు.ఈ మేరకు ముత్తరాశిపాళెంలోని కరిమారియమ్మ ఆలయంలో నోటిఫికేషన్ ప్రతులకు పూజలు,అభిషేకాలు జరిపారు.అమరావతిని 2024 జూన్ 2 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తున్నట్లు బిల్లులో పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో డాక్టర్ దశరధాచ్చారి,మిన్నల్ రవి,యం.సుబ్బయ్య, డాక్టర్ యం. ఉమేష్రావు డివి నారాయణ, వజ్రం కిషోర్ కోట చంద్రశేఖర్ చిల్లకూరు మణి, చంద్రకళ, కృష్ణమూర్తి,శివారెడ్డి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త



న్యాయవాదల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామనిఏపి బార్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన సత్తు అంకయ్య అన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన అంకయ్యను మంగళవారం బార్ అసోసియేషన్ సారధ్యంలో సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముని ప్రసాద్ సారధ్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంకయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించటంలో తాము కీలకంగా వ్యవహరిస్తామన్నారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ చట్టం కోసం వెల్ఫెర్ ఫండ్, హెల్త్ ఇన్సురెన్సు,డెత్ బెనిఫిట్స్, వాలంటీర్ రిటైర్మెంట్ తదితర విషయాలపై విశ్లేషణాత్మంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయవాదులు సమైక్యంగా ఉంటూ పరిష్కరించుకోవాలన్నారు. సన్మాన సభలో అధ్యక్షులు ఆరంబాకం మునిప్రసాద్, కాకిచిన్న అంకయ్య, మునిశేఖర్, వవేది, మీర్జావలి, రాజేష్, బివి చలమయ్య, వెంకటాచలపతి, కన్నలి ప్రభాకర్రెడ్డి, భక్తవత్సలనాయుడు, లోక్నాద్రెడ్డి, వీరరాఘవ రెడ్డి, పార్థసారధి, దుష్యంత్ బాబు, భీమేశ్వరి, ప్రజ్ఞశ్రీతదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి డిపోలో ప్రయాణీకులకు సదుపాయాల వితరణ

తొట్టంబేడు,ఏప్రిల్7 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఆర్టిసిడిపోలో ప్రయాణీకుల సౌకర్యార్థం 16సీట్లు,60 చెత్త కుండీలను వితరణగా అందించారు. మంగళవారం శ్రీసిటి లోని సిఎస్ఆర్ టీం సేవా ట్రస్టు సారధ్యంలో ఈ వితరణ అందించారు.వీటిని డిపో మేనేజర్ రేవతి కి అందించారు. ఈ కార్యక్రమాలకు నెల్లూరు జోనల్ చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్రెడ్డి, దాతలు హాజరయ్యారు.ప్రయాణీకుల సౌకర్యార్థం మంచినీటి కోసం ఆర్ఓ ప్లాంట్ అందిస్తామన్నారు. డిపోలో ప్రయాణీకులకు ఏసౌకర్యం కావాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ మేనేజర్ దయాకర్రెడ్డి వివిధ ఆర్టిసి డిపోల మేనేజర్లు రేవత(శ్రీకాళహస్తి)రామకృష్ణ(వెంకటగిరి),రమణ (సూళూరుపేట) తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో శ్రీసిటి ఎండి సతీమణి నీరిషా సన్నారెడ్డి హజరయ్యారు.వారికి డిపో మేనేజర్లు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్వీయూ పరిధిలో లా కాలేజీల కుంభకోణం బహిర్గతం!

తిరుపతి విద్య ఏప్రిల్ 7 ప్రభాత వార్త



ఎస్వీయూ పరిధిలో నడుస్తున్న కొన్ని లా కళాశాలల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేపట్టడం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అప్రూవల్ లేకపోయినా తరగతులు నిర్వహించడం, లక్షల రూపాయలు ఫీజుల పేరుతో వసూలు చేయడం వంటి అంశాలు ఇప్పుడు పెద్ద కుంభకోణంగా మారాయి.విశ్వసనీయ సమాచారం ప్రకారం, సంబంధిత రెండు లా కళాశాలలకు 202526 విద్యా సంవత్సరానికి ఎస్వీయూ అనుబంధం లేదు. అంతేకాకుండా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి కూడా లేని పరిస్థితిలో విద్యార్థులను చేర్చుకోవడం చట్టవిరుద్ధం.

### అనుమతుల్లేక అడ్మిషన్లు.. లక్షల ఫీజుల దందా..
### 240 మంది విద్యార్థుల భవిష్యత్తు సంకటంలో

అయినప్పటికీ యాజమాన్యాలు లాభాపేక్షతో అక్రమ అడ్మిషన్లు కొనసాగించడం గంభీరమైన ఉల్లంఘనగా మారింది.ఈ అక్రమాల కారణంగా ఇప్పటికే సుమారు 240 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఫీజుల పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేసినప్పటికీ, వారి చదువు చట్టబద్ధతపై అనుమానాలు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థులు,తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారంపై ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున స్పందిస్తూ, ఇది సాధారణ తప్పిదం కాదని, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ విద్యా వ్యాపారమని ఆరోపించారు. మంగళవారం ఎస్వీయూ వీసీ టాటా నర్సింగరావును కలిసి వినతిపత్రం సమర్పించిన ఆయన, సంబంధిత కళాశాలలపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం1982, సెక్షన్ 20కు వ్యతిరేకంగా ఈ కాలేజీలు కొనసాగుతున్నాయని, ఉన్నత విద్యామండలి అనుమతులు లేకుండా వ్యవహరించడం మరింత తీవ్రమైన అంశమని పేర్కొన్నారు.

ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నప్పటికీ,ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ వ్యవహారం మరింత పెద్ద ఉద్యమంగా మారే అవకాశం ఉందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.ఈ సందర్భంగా సిటీ ప్రెసిడెంట్ షేక్ జావెద్, చంద్రశేఖర్ నాయక్, కుమార్, శోభరాజు, శశిధర్ తదితరులు పాల్గొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తిరుపతి డివిజన్

## సత్యవేడు తహసీల్దార్‌గా శివప్రసాద్



సత్యవేడు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: సత్యవేడు నూతన తహసీల్దార్‌గా ఎస్.శివప్రసాద్ నియమితుల య్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన రాజశేఖర్‌ని జిల్లా కలెక్టర్ బదిలీచేయడం జరిగింది. ఆయన స్థానంలో శివప్రసాద్‌ని నియమించారు. ఆయన బాధ్యతలు కూడా స్వీకరించారు.

## మండల అభివృద్ధే నా లక్ష్యం - అధ్యక్షుడు శివకుమార్



సత్యవేడు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: సత్యవేడు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని నూతనంగా నియమితులైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పరుచూరి శివకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జడేరి మాజీ సర్పంచ్ భర్త బాబు యాదవ్‌నాయకులతో మర్యాద పూర్వ కలసి ఆయనకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, శివయ్య, వాసు, రాధయ్య, కోనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ 14వ జిల్లా మహాసభను విజయవంతం చేయండి



విజయపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: చిత్తూరులో నిర్వహించే 14 ఏఐటీయూసీ మహా సభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రమైన విజయపురంలో మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్రప్రభుత్వంలో పోరాటం చేసి సాధించుకున్న లేబరు చట్టాలను కార్మికులు చేసిన పోరాటాన్ని, ఆశ, అంగన్‌వాడీల కోసం చేస్తున్న ఉద్యమాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ షీబాలక్ష్మి, ఏఐటీయూసీ నియోజకవర్గనాయకులు ఏసుపాదం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి



తిరుపతిరూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: అనారోగ్య, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేసి, ఆపద్బాంవుడుగా ఎమ్మెల్యే నాని నిలుస్తున్నారు. మంగళవారం రఘునాధ రిసార్ట్స్‌లోని పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్‌నేత బాలచంద్రారెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో మున్సిపల్ కార్పొరేషన్ విశ్రాంత ఉద్యోగుల సదస్సు



తిరుపతి,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి: మున్సిపల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాయలసీమ రీజనల్ సర్వేసభ్య సమావేశం మంగళవారం తిరుపతిలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ గోగురాజు అధ్యక్షతన ఏర్పాటుచేశారు. అసోసియేషన్ బలోపేతం చేయుటకు అన్ని జిల్లాలలో కమిటీలు ఏర్పాటు చేసి ఎక్కువ సభ్యులను చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ గోగురాజు, రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డివిఎస్ఎన్ మూర్తి (మురళి) ,అసోసియేషన్ కోశాధికారి జి వేణుగోపాలస్వామి, నరసింహమూర్తిగా, నవాబ్ జానీ, మునిస్వామి, వెంకట రామయ్య ,ముఖ్య అతిధిగా కేఎల్‌వర్మ పాల్గొన్నారు.

## జ్యోతి కి డాక్టరేట్



యూనివర్సిటీ(తిరుపతి),ఏప్రిల్ 7ప్రభాతవార్త: పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని పి. జ్యోతి కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. అనురాధ తెలిపారు. ఈమె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్ యస్. జోష్న రాణి, మార్గదర్శకత్వంలో "ఏ స్టడీ ఆఫ్ స్లీప్ డిసార్డర్స్ ఇన్ ప్రీమెనోపాసల్ విమెన్ అండ్ పోస్టుమేనోపాసల్ విమెన్ విత్ టైపు2 డయాబెటిస్ మెల్లిటస్" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని పి. జ్యోతి కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. పి. జ్యోతికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## అరటిలో నూతన వంగడాలు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: రైల్వే కోడూరు నియోజకవర్గ రైతులకు అరటిలోని నూతన వంగడాల గురించి వ్యవసాయ అధికారి కార్యాలయం నందు "కిసాన్ గోస్తిస్" కార్యక్రమం ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ,ఉద్యాన పశుసంవర్ధక, మైక్రో ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓక్లాండ్ కంపెనీ వారి మైక్రో ఇరిగేషన్ డ్రిప్ పరికరాలు, పురుగుమందుల గూర్చి డ్రోన్ సహాయంతో స్ప్రేయింగ్, మైక్రో ఇరిగేషన్ డ్రిప్ పరికరాలు, ప్రకృతి వ్యవసాయం గురించి ఎన్నో సందేహాలను రైతులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి డిపార్ట్మెంట్ వారు వారి స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం చేశారు. డ్రాగో డ్రోన్స్,అరటిలో కొత్త వంగడాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రైల్వే కోడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ మణి, అనంతరాజుపేట హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్ నుండి సీనియర్ సైంటిస్ట్ సందీప్ నాయక్,బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, ఏవో సందీప్ వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులు వినియోగంలోకి తీసుకురావాలి - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: జిల్లాలో వేసవి దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడికి, హీట్ వేవ్స్ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, మున్సిపల్ కమిషనర్లు, తదితర అధికారులతో వర్చువల్ గా జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, హీట్ వేవ్స్ పరిస్థితుల దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్, జనాభా లెక్కలు (సెన్సస్), పీ-3 కార్యక్రమం, సోషల్ ఫారెస్ట్ (హరిత ఆంధ్రప్రదేశ్) అమలుపై జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... హీట్ వేవ్స్ కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా బోర్లు, పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరాను నిరంతరం కొనసాగించాలని సూచించారు. జిల్లాలో రిపేర్ అయిన చేతి పంపులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వడ దెబ్బ కేసులను ఎదుర్కొనేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సిద్ధంగా ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలు అత్యవసమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఫీల్డ్ స్థాయిలో అధికారులు పర్యవేక్షణ పెంచి, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజల సంక్షేమం కోసం కాబట్టి, అమలులో ఎటువంటి నిరక్ష ్యం ఉండకూడదని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. భరత్ నాయక్, సోషల్ ఫారెస్ట్. అధికారి పవన్ కూమర్, డిఆర్‌డిఏపిడి శోభన్ బాబు, ద్వామా పిడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, సీపీవో రాజశేఖర్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డిసిహెచ్ ఎస్ ఆనందమూర్తి, డిఎస్ఓ రాజు, సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులలో అపార ప్రతిభ: జి.డి.రామ్




తిరుపతి విద్య, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: స్థానిక మహతి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన మ్యాపిల్ 8వ వార్షికోత్సవం ఘనంగా, రంగులహారంగా జరిగింది. యూ కె జి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు అందించిన నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల ధైర్యం, స్టేజ్ ప్రెజెన్స్, ప్రదర్శనల నాణ్యత విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రేమ భక్తి దాసా మాట్లాడుతూ, మ్యాపిల్ చిన్నారుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తోందన్నారు. ఇది కేవలం వార్షికోత్సవం కాకుండా, భవిష్యత్తు నిర్మాణానికి దారితీసే ప్రతిభా యాత్ర అని అభిప్రాయపడ్డారు. విద్య పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, ఆత్మవిశ్వాసం, విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపొందనలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.మరో ముఖ్య అతిథి జి.డి. రామ్ మూర్తి మాట్లాడుతూ, చిన్నారుల ప్రదర్శనలు ప్రొఫెషనల్ స్థాయి నాణ్యతను తలపించాయని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్న వయసులోనే హోలిస్టిక్ లెర్నింగ్ అందించడం అభినందనీయమన్నారు.పాఠశాల కరస్పాండెంట్ కవిత మాట్లాడుతూ, పిల్లల ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దడంలో మ్యాపిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. పుస్తక జ్ఞానంతో పాటు ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నైతిక విలువలు కలిగిన సంపూర్ణ విద్యను అందించడం తమ లక్ష ్యమని వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు పురస్కారాలు అందజేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రదర్శనలను ఆస్వాదించి ఆనందం వ్యక్తం చేశారు. వార్షికోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దుర్గ, బోధన సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల విడుదలకు సన్నాహాలు పూర్తి

### 15 తర్వాతే ప్రకటన

తిరుపతి విద్య, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదలకు అధికారులు వేగంగా సన్నాహాలు చేస్తున్నారు. తిరుపతి కేంద్రంగా ఎస్వీ జూనియర్ కళాశాలలో గత 18 రోజులుగా కొనసాగిన ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ప్రశ్నాపత్రాల మూల్యాంకనం మంగళవారంతో పూర్తైంది.ప్రస్తుతం కంప్యూటరీకరణ, మార్కుల సమీకరణ, జాబితాల సిద్ధం వంటి కీలక ప్రక్రియలు కొనసాగుతున్నాయి. మరో వారం రోజుల్లో ఈ ప్రక్రియలు పూర్తి కానున్నట్లు సమాచారం.అనంతరం ఈనెల 15 లేదా 17వ తేదీలలో ఇంటర్మీడియట్ ఫలితాలను అధికారికంగా విడుదల చేయనున్నట్లు తెలిసింది. ఫలితాల ప్రకటనకు సంబంధించి అధికారులు కసరత్తు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

## బీటెక్ విద్యార్థులకు మరో అవకాశం..

### రీవాల్యుయేషన్‌కు 17 వరకు చాన్స్

తిరుపతి విద్య, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: బీటెక్ సెకండ్ సెమిస్టర్ ఫలితాలపై అసంతృప్తిగా ఉన్న విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ, రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. ఎస్వీయూ పరిధిలో ఇటీవల విడుదలైన ఫలితాలకు సంబంధించి రీవాల్యుయేషన్‌కు అప్లై చేయాలనుకునే వారు ఈనెల 17వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజామాణిక్యం తెలిపారు.విద్యార్థులు వర్సిటీ నిర్ణయించిన ఫీజులను చెల్లించి, తమ దరఖాస్తులను ఎగ్జామినేషన్ విభాగంలో సమర్పించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత ఎలాంటి దరఖాస్తులను స్వీకరించబోమని అధికారులు సూచిస్తున్నారు.

## మాల్ ప్రాక్టీస్‌పై కఠిన చర్యలు..

### 14 మంది విద్యార్థులు డీబార్

తిరుపతి విద్య, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ఎస్వీయూ పరిధిలో నిర్వహిస్తున్న ఎల్ఎల్ బి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌పై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన మొదటి, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన 14 మంది విద్యార్థులను డీబార్ చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజామాణిక్యం తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రాన్ని హైపవర్ ఇన్స్పెక్షన్ కమిటీ నిరంతరం తనిఖీలు చేస్తోందని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని విద్యార్థులకు స్పష్టం చేశారు.

## తమిళ భాష మాధుర్యం మెరిపించిన వేడుకలు

### విద్యార్థుల్లో సంస్కృతి పట్ల ఉత్సాహం పెంపు




తిరుపతి విద్య, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: తమిళం అత్యంత మధురమైన భాషల్లో ఒకటిగా వెలుగొందుతుందని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన తమిళ నూతన సంవత్సరం వేడుకలు భాషా సౌందర్యం, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసీ మాట్లాడుతూ తమిళ విద్యార్థుల కోసం ప్రత్యేక క్లబ్ ఏర్పాటు చేయాలనే ప్రయత్నాన్ని అభినందించారు. భాషా పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.పరమాచార్య గురుకుల విద్యార్థులు చంద్రమోళి, సేతురామన్, ఆదిత్యల వేద మంత్ర పఠనం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. అనంతరం వెంకటకృష్ణ ప్రబంధ సేవ, విద్యాశంకర్ తిరువాసగం గానం, తమిళ్ తాయ్ వాళుత్తు ప్రదర్శనలు సాంస్కృతిక అందాన్ని ప్రతిభింబించాయి.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, ప్రొఫెసర్ శంకర నారాయణన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వేడుకలకు మరింత శోభ చేకూర్చారు.

## ఎంసీఏ ఫలితాల్లో మెరిసిన రిమ్స్ విద్యార్థులు

### టాప్ జీపీఏలతో కాలేజీకి కీర్తి



తిరుపతివిద్య, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ఎస్వీయూ విడుదల చేసిన ఎంసీఏ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో రిమ్స్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఉన్నత జీపీఏలతో టాప్ స్థానాల్లో నిలిచి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేయడం విశేషంగా నిలిచింది.ప్రిన్సిపాల్ డా. జె. ప్రకాశ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, వై. మంజుల 8.61 జీపీఏతో మొదటి స్థానం, జి. రాఘవేంద్ర 8.52 జీపీఏతో ద్వితీయ స్థానం సాధించారు. ఇ.దీప్తి 8.45, జె.లహరి శ్రీదత్త 8.41, జె. పావని 8.38 జీపీఏలతో తదుపరి స్థానాల్లో నిలిచారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, మొదటి మరియు రెండవ స్థానాలు సాధించిన వారికి ప్రిన్సిపాల్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వరుసగా రూ.1116, రూ.516 నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా రాయలసీమ విద్యాసంస్థల డైరెక్టర్లు కొండారెడ్డి, ఆనంద్ రెడ్డి, విజయ్ రెడ్డి, విభాగాధిపతులు డా. పి.నిరంజన్ రెడ్డి, పి.మధుర, అధ్యాపకులు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## పాఠశాల ప్రహరీ శిలాఫలకం ప్రారంభించిన ఎమ్మెల్యే



కేవీబీ పురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కేవీబీ పురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీగోడ నిర్మాణ శిలాఫలకాన్ని సత్యవేడు ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సురేష్ ఎమ్మెల్యేతో పాటు విద్యాశాఖ అధికారులు లక్ష్మిపతి, రవికుమార్, మాజీ సర్పంచ్ కర్పూరెడ్డి, చెంగారెడ్డి, భారతి విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రతి విద్యార్థి నూటికి వంద శాతం పాసయ్యే విధంగా విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ మాజీ రాష్ట్ర వీఆర్‌వోలసంఘం నాయకుడు కారూరు జనార్ధన్‌రెడ్డి ఘనంగా శాలువలతో ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు 101 దిష్టి టెంకాయలు కొట్టి, భారీ కేన్‌తో గజమాలతో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

### ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ పద్మజ




సత్యవేడు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: సత్యవేడు మండల పరిధిలోని శ్రీసిటీసమీపంలో యోగ, మెడిటేషన్ వంటి ఆరోగ్య సూత్రాలు నిత్యం పాటించడం ద్వారా మన ఆరోగ్యం కాపాడుకోవచ్చు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్(ఈఎస్ఐ) శాఖ కడప జాయింట్ డైరెక్టర్, డాక్టర్ పి.పద్మజ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని సత్యవేడు సమీపంలో శ్రీసిటీ సెజ్ పరిధిలోని అంబర్ ఏసీల తయారీ కంపెనీలో పనిచేసే ఈఎస్ఐ కార్మికులకు మంగళవారం సూళ్లూరుపేట ఈఎస్ఐ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ సంస్థ కార్మికులకు అందిస్తున్న ప్రయోజనాలను ప్రతి ఒక్క కార్మికుడు ఉపయోగించుకోవాలని జేడీ డాక్టర్ పి.పద్మజ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్టు డాక్టర్లు కె.రామకృష్ణ, పి.లీలాకుమార్, ఎస్.కిషోర్, ఎం.శ్రావణ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు తెలపండి... పరిష్కారానికి కృషి చేస్తా



చిట్వేలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీడీవో సభా భవనం వేదికగా ఏప్రిల్ 9 గురువారం ఉదయం నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశానికి మండల ప్రజలు ముందస్తుగా తమ పరిధిలో గల సమస్యలను తెలిపితే చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన నాయకులు రాజుకుంట ఎంపీటీసీ నానబాల నాగార్జున మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు సమావేశానికి ప్రత్యక్షంగా హాజరు కాలేరు కాబట్టి తమ సమస్యలను తెలియపరచాలన్నారు. తమ పరిధిలోని విద్య, వైద్య, త్రాగునీరు, సాగునీరు, ఉపాధి, వెలుగు, ఆర్టీసీ, విద్యుత్ వంటి అన్ని శాఖలకు సంబంధించిన ఏసమస్యలైనా తనకు తెలియజేస్తే, వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని నాగార్జున హామీ ఇచ్చారు.